సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 246

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

### అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ,సెప్టెంబరు4(సాక్ష్యం): ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్

మిగతా 2 లో..

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

### జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,సెప్టెంబరు4(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ- నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ-, శాతవాహన వర్సిటీ-, పాలమూరు

2 లో

## అమిత్ షా పర్యటన రద్దు

హైదరాబాద్,సెప్టెంబరు4(సాక్ష్యం): కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు అయ్యింది. ఇప్పటికే అమిత్ షా హైదరాబాద్ టూర్ షెడ్యూల్ ఫిక్స్ కాగా చివర్లో పర్యటన క్యాన్సిల్ అయ్యింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ- కారణంగా అమిత్ షా హైదరాబాద్ టూర్ క్యాన్సిల్ చేసుకున్నట్లు- సమాచారం. షెడ్యూల్ ప్రకారం 6న ఖైరతాబాద్ బడా గణపతి

2 లో

## ఎస్ఎల్‌బీసీ పనుల్లో సింగరేణికి భాగస్వామ్యం

### అధికారులకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,సెప్టెంబరు4(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ కేవలం నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణకే అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దీని పనుల్లో సింగరేణిని భాగస్వామ్యం చేయాలన్నారు.

2 లో

## నేడు రేషన్ దుకాణాల బంద్

### రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు

హైదరాబాద్,సెప్టెంబరు4(సాక్ష్యం): తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు

2 లో

## దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చాం

### తదుపరి తరం కోసం సంస్కరణలు అవసరం

- అందుకే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,సెప్టెంబరు4(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ

మిగతా 2 లో..

## ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

### కొడంగల్ ఎంతో.. నాకు కామారెడ్డి కూడా అంతే

- ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం
- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- నష్టపోయిన విద్యార్థులకు భరోసా
- జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన
- భాధిత ప్రజలతో చర్చించిన సీఎం రేవంత్
- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- వరద నష్టాలపై స్థానికులతో చర్చ
- బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికల తయారుకు ఆదేశం

కామారెడ్డి,సెప్టెంబరు4(సాక్ష్యం): నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని

మిగతా 2 లో..

"వందేళ్లలో ఎప్పుడూ కామారెడ్డిలో ఇంతటి వర్షపాతం నమోదు కాలేదు. ప్రభుత్వ సహకారమే కాదు, స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మీకు కష్టం వచ్చిన అన్ని రోజులు మీతోనే ఉన్నారు. రాత్రిపగళ్లు మీతోనే గడిపారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా మీకు మనోధైర్యం ఇచ్చారు. మిమ్మల్ని కాపాడుకున్నారు. ఆయన కామారెడ్డిలోని పరిస్థితులను వివరించిన తర్వాత వెంటనే ఇక్కడకు రావాలని అనుకున్నాం. కానీ వాతావరణ పరిస్థితుల వల్ల మెదక్‌లోనే అధికారులతో సహాయక చర్యలపై ఆరా తీశాం. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి. మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడికి వచ్చాను. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. వరదల్లో చనిపోయిన వారికి రూ.5 లక్షలు పరిహారం, పశుసంపద, పంటను కోల్పోయిన వారికి కూడా సాయం చేస్తాం." - రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి





## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

కామారెడ్డి,సెప్టెంబరు4(సాక్ష్యం): వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని

మిగతా 2 లో..

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన భట్టి, తుమ్మల



న్యూఢిల్లీ,సెప్టెంబరు4(సాక్ష్యం): ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర

మిగతా 3 లో..

## కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

### ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

నాగర్‌కర్నూల్,సెప్టెంబరు4(సాక్ష్యం): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల

మిగతా 2 లో..

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

నల్గొండ,సెప్టెంబర్4(సాక్ష్యం): నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్

మిగతా 2 లో..





## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

### ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు

హైదరాబాద్,సెప్టెంబరు4(సాక్ష్యం): ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కై-వసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1 ఎక్స్ -టె-న్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## పంజాబ్ వరదల్లో 37మంది మృత్యువాత

ఛండీగఢ్,సెప్టెంబరు4(సాక్ష్యం): పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టు-కొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.



# సంపాదకీయం

## జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ– మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

మొదటిపేజీ తరువాయి..

ంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం–7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు– ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా–పబ్లిసిటీ– సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.




# దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చాం



మొదటిపేజీ తరువాయి..

పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారిందన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్టీ–లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు– అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది



చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు– మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు.



ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు– చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు– చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

వర్సిటీ–, మహాత్మాగాంధీ వర్సిటీ–, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ–, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీ–ల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు– రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ–లు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మందిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో జీహెచ్ఎమ్/ప్రిన్సిపాల్‌లు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు–, పీడీలు, ఎల్ఎఫ్ఎల్‌లు 21 మంది, ఎస్జీటీ–, పీఈటీ–, లాంగ్వేజ్ పండిట్‌లు, టీజీటీ–లు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీ–చర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నుంచి ఒకరు ఉన్నారు.

## అమిత్ షా పర్యటన రద్దు

మొదటిపేజీ తరువాయి..

శోభాయాత్రలో అమిత్ షా పాల్గొనాల్సి ఉంది. అమిత్ షా రాక నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు, అధికారులు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు– కూడా చేశారు. కానీ, సెప్టెంబర్ 9న జరగనున్న రాష్ట్రపతి ఎన్నిక సన్నాహాలు, ఎంపీలతో భేటీ– కారణంగా అమిత్ షా హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు– తెలుస్తోంది. అయితే, అమిత్ షా పర్యటన రద్దు వెనక కారణం ఇదేనా లేక మరేదైనా ఉందా తెలియాల్సి ఉంది.

## ఎస్ఎల్‌బీసీ పనుల్లో సింగరేణికి భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఎల్‌బీసీ పనులు మళ్లీ ప్రారంభించే కార్యాచరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్లు ఇచ్చే అవకాశం ఈ ప్రాజెక్టు ద్వారా ఉందన్నారు. 2027 డిసెంబరు 9లోపు ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి తెలంగాణ ప్రజలకు అంకితమివ్వాలని సీఎం అన్నారు. శ్రీశైలం నుంచి అక్కంపల్లి వరకు ఉన్న సమస్యలపై సమాచారం ఇవ్వాలి. వివరాలు ఇస్తే ఒక్క సమావేశంలో సమస్యలు పరిష్కారం చేస్తాం అన్నారు. అటవీశాఖ అనుమతులపై ప్రత్యేకదృష్టి పెట్టాలి. ప్రాజెక్టు పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావొద్దన్నారు. గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ పరికరాలను సిద్ధం చేసుకోవాలి. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలను వాడుకోవాలని సీఎం సూచించారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## నేడు రేషన్ దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి..

రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు– డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గత ఐదు నెలలుగా కమిషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

మొదటిపేజీ తరువాయి..

మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి..

చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు– నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.



# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

మొదటిపేజీ తరువాయి..

మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న



ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# డిఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

## మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్
## జిల్లాలో వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు

అమరావతి,సెప్టెంబర్4(సాక్ష్యం): డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజక వర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని




లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లిని సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటు-న్నారని మంత్రులు వివరించారు.

అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీ-లో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం.ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటు-ంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసిచారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష...

## పరీక్షకు హాజరుకానున్న 6593 మంది అభ్యర్థులు
## పరీక్ష నిర్వహణకు 17 కేంద్రాలు..డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం.

విజయవాడ,సెప్టెంబరు4(సాక్ష్యం): ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్




పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, లైజన్ ఆఫీసర్లు, ఛీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 7వ తేది ఆదివారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష ఆఫ్ లైన్ ఓఎంఆర్ ఆధారితంగా జరగనున్నాయన్నారు. ఈ పరీక్షకు నగరంలో 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్షలకు 6,593 అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. 17 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 17 మంది లైజన్ ఆఫీసర్లను నియమించామన్నారు. 7వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 5:30 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. పరీక్ష నిర్వహణలో ఛీఫ్ సూపరింటెండెంట్ల పాత్ర కీలకమని ఈనెల 6వ తేదిన ఇన్విజిలేటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో సంబంధిత తహశీల్దార్లు, 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉదయం 6 గంటల నుండి సా. 6 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా ఏపిసిపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవరస మందులతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని, త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్‌లను అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసి పరీక్షా కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ సిహెచ్ సాయి ప్రకాష్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరిండెంట్ ఎస్.సలీం, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

**ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా**

**రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా**

**ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు**

**2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు**

**పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు**

**ఎపిఓ కేబినేట్ కీలక నిర్ణయాలు**

అమరావతి,సెప్టెంబరు4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం



లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు- చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

అమరావతి,సెప్టెంబరు4(సాక్ష్యం): సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు . ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని సీఎం చంద్రబాబు.. మంత్రలపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ- ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చించారు


## NOTICE OF LOSS OF SHARE CERTIFICATE

NOTICE is hereby given that following share certificate(s) of Vimta Labs Limited (the Company) having its registered office at 141/2, 142 IDA Phase II, Cherlapally, Hyderabad - 500051, Telangana, are lost/misplaced. I SURENDER REDDY GADE,SHOBHA GADE residing at 8-3-833/282,Phase 2,Kamalapuri Colony, Srinagar Colony, Khairatabad, Hyderabad,Telangana-500073, the registered holder of below mentioned shares hereby give notice that the share certificate(s) in respect of the said shares have been untraceable and I have applied to the Company for issue of duplicate certificate(s)/letter of confirmation(s).

| FOLIO NO | NAME | CERTIFICATE NO. | Distinctive Nos FROM - TO | | SHARES |
|---|---|---|---|---|---|
| VLL006388 | SURENDER REDDY GADE SHOBHA GADE | 46387 - 46388 | 4512706 | 4513705 | 1000 |

Any person who has/have a claim in respect of the said certificate(s) should lodge his/her/their claim with all supporting documents with the Company at its registered office. If no valid and legitimate claim is received within 15 days from the date of publication of this Notice, the Company will proceed to issue duplicate share certificate to me.

Sd/-
SURENDER REDDY GADE
SHOBHA GADE

Date: 05/09/2025
Place: Hyderabad


# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

## దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షాతిరేకాలు
## మీడియాతో బిజెపి అధ్యక్షుడు మాధవ్

మచిలీపట్నం,సెప్టెంబరు4(సాక్ష్యం): నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బీజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ



సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.


## Chola Enter a better life
## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకం నోటీసు (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) మరియు 9(1) కింద జారీ చేయబడిన సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

కాలమ్ (ఎ)లో సూచించిన క్రింద వివరించిన స్థిరాస్తి(లు) కాలమ్ (సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడింది / వసూలు చేయబడింది, దీని నిర్మాణాత్మక ఆస్తిని కాలమ్ (డి)లో వివరించిన విధంగా అధీకృత అధికారి హౌసింగ్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకున్నారు, క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా, ఏదయితే ఉందో అది" "ఎక్కడ ఉందో అలాగే" పై విక్రయించబడుతుందని కాలమ్ (ఎ)లో సూచించిన సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది:
ఋణగ్రహీత / తనఖాదారు(లు) / చట్టపరమైన వారసుడు, చట్టపరమైన ప్రతినిధులకు నోటీసు ఇవ్వబడింది. (తెలిసిన లేదా తెలియని), సంబంధిత రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) యొక్క కార్యనిర్వాహకుడు(లు), నిర్వాహకుడు(లు), వారసుడు(లు) & అప్పగింతదారు(లు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క కాలమ్ (ఎ) యు/ఎస్. 8(6)లో సూచించబడవచ్చు. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం, దయచేసి చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటియర్ వెబ్‌సైట్ అంటే https://www.cholamandalam.com & www.auctionfocus.in లో అందించిన లింక్‌ను చూడండి.

| | (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ & ఎఫ్) | (జి) |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | లోన్ అకౌంట్ నం./ రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / గ్యారెంటర్(లు) పేర్లు | వసూలు చేయవలసిన O/S బకాయిలు (సెక్యూర్డ్ అప్పులు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ | స్వాధీనతా రకం | రిజర్వ్ ధర (రూ.లో) / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.లో) | వేలం తేదీ & సమయం |
| 1 | లోన్ అకౌంట్ నం.(లు). : HL04VJI000055155 1. శివ రవీంద్ర బాబు మేకల 2. మేకల రమాదేవి చిరునామా : డోర్ నెం. 12-22, తాడిగడ డొంక రోడ్, వినాయకనగర్, విజయవాడ (రూరల్), ఆంధ్రప్రదేశ్ - 520007. ఇక్కడ కూడా: ఆర్.ఎస్. నం. 225 / డోర్ నెం. 4-115, ఓల్డ్ ఎంఆర్ఓ ఆఫీస్ రోడ్, న్యూ పంచాయత్ ఆఫీస్ రోడ్, అసిస్ట్ నెం.1023, పెనమలూరు గ్రామం పెనమలూరు మండలం కృష్ణా జిల్లా - 521139. ఆంధ్రప్రదేశ్ కొత్త పంచాయతీ కార్యాలయం కృష్ణా - 521139. | రూ. 34,35,525/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ముప్పై వేలు ఐదు వందల ఇరవై ఐదు మాత్రమే) 18-08-2025 నాటికి బకాయి | కృష్ణా జిల్లా, కంకిపాడు ఎస్.ఆర్.ఓ. పరిధిలోని పెనమలూరు పంచాయతీ, పెనమలూరు మండలం వద్ద 136.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తి మొత్తం ఐటెమ్ నెం. 1: **తూర్పు:** గజ్జి రామారావు స్థలం 28'.6" **దక్షిణం:** కిలారు సుబ్బారావు మరియు ఇతరుల స్థలం 38'.0" **పశ్చిమం:** గుల్లపల్లి బేబీ స్థలం 28'.6" **ఉత్తరం:** కొంతవరకు కార్యనిర్వాహకుల మిగిలిన స్థలం మరియు ఐటెమ్ నెం. 2 కొంతవరకు 39'.0" పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 121.36 లేదా 101.46 చదరపు గజాల విస్తీర్ణం D.No.4-115, పాత అసెస్‌మెంట్ నెం. 1023, కొత్త అసెస్‌మెంట్ నెం. 1262, విద్యుత్ నం. 6521352004100 అన్ని సౌకర్యాలతో సహా, **ఐటెమ్ నెం. 2:- తూర్పు:** గజ్జి రామారావు సైట్ 24'.6" **దక్షిణం:** ఐటెం నెం.1 సైట్ 5'.6" **పశ్చిమం:** గజ్జి దుర్గా ప్రసాద్ సైట్ 24'.6" **ఉత్తరం:** పంచాయతీ బజార్ 5'.6" పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 14.97 చదరపు గజాలు లేదా 12.51 చదరపు మీటర్ల స్థలం. పైన పేర్కొన్న 1 & 2 అంశాలలో 260 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ RCC నివాస భవనం యొక్క ప్లింత్ ఏరియా మరియు 200 చదరపు అడుగుల A.C.C షెడ్ యొక్క ప్లింత్ ఏరియా అన్ని సౌలభ్య హక్కులతో. | భౌతిక | రూ. 16,20,000/- (రూపాయలు పదహారు లక్షల ఇరవై వేలు మాత్రమే) / రూ. 1,62,000/- (రూపాయలు ఒక లక్షా అరవై రెండు వేలు మాత్రమే) | 25-09-2025 మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు (టెండర్ డాక్యుమెంట్ పరంగా ఒక్కొక్కటి 5 నిమిషాల స్వయంచాలక పొడిగింపులతో) |

తనిఖీ తేదీ & సమయం: 23.09.2025 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య | కనీస బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-

బిడ్ / ఈఎండీ / పాల్గొనడానికి అభ్యర్థన లేఖ సమర్పించేందుకు చివరి తేదీ : 24.09.2025 సాయంత్రం 5.00 గంటలకు ముందు

* రుణ ఒప్పందం పరంగా వర్తించే అదనపు వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి. చెల్లింపు తేదీ మరియు / లేదా దాని అమలు తేదీ వరకు .
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏవైనా సహాయం కోసం, లేదా బిడ్ డాక్యుమెంట్ పొందడానికి మరియు ఏవైనా ఇతర ప్రశ్నల కోసం, దయచేసి శ్రీ పరిమి శ్రీధర్‌ను వారి మొబైల్ నంబర్. 73374 82233, ఈ-మెయిల్ ఐడి: parimisv@chola.murugappa.com / శ్రీమతి కోమల్ శర్మ, 8870464652, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంతవరకు, పైన పేర్కొన్న స్థిరాస్తులు / సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.

తేదీ: 04.09.2025
ప్రదేశం: కృష్ణా, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కొరకు

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం..

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 4(సాక్ష్యం):
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో ఘనంగా గాయత్రి




స్కూల్లో టీచర్స్ డే జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.రేపు సెలవుదినం కాబట్టి ఈరోజు ముందస్తు నిర్వహించడం జరిగింది మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ టీచర్స్ అందరూ పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలను అబాసుపాలు చేసేందుకు కుట్ర

### లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియానాయక్

కోదాడ, సెప్టెంబర్ 4 (సాక్ష్యం):
ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థినీయులకు మానవతా దృక్పథంతో ఉచిత చదువుతోపాటు ఉచిత హాస్టల్ వసతి తో నాణ్యమైన సాంకేతిక విద్యను



అందిస్తున్న "కిట్స్" మహిళా ఇంజనీరింగ్ కళాశాలను అబాసు పాలు చేయడం తెలంగాణ ఉద్యమంలో ఓయూ జేఏసీ నేతగా ప్రధాన భూమిక పోషించిన బట్టు శ్రీహరి కి తగదని లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియానాయక్ స్పష్టం చేశారు..... గురువారం కోదాడలో ఆయన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. బడుగు బలహీన వర్గాల బాలికలకు సాంకేతిక విద్య అందించడంతోపాటు వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విద్యా సంస్థపై ప్రతి విద్యా సంవత్సరం అడ్మిషన్ల సమయంలో కొంతమంది చేస్తున్న కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని బట్టు శ్రీహరి వారికి వత్తాసు పలకడాన్ని వారు ఖండించారు. కళాశాలకు అన్ని రకాల అనుమతుల తో సజావుగా నడిపిస్తున్న యాజమాన్యాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. ఈ నెల 1న హైదరాబాదులో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆ కళాశాల యాజమాన్యాన్ని అడ్డుకోవడంతోపాటు వారి నుంచి ఫైళ్ళు లాక్కోవడాన్ని ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. తప్పుడు విధానాలు మానుకోకపోతే తమ సంఘ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మావత్ రాజు నాయక్. జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్. ప్రధాన కార్యదర్శి నాగు నాయక్ .నాగరాజు నాయక్ శీను నాయక్ పాల్గొన్నారు.

## ఒక్కరి నేత్రదానం తో నలుగురికి కంటి చూపు: డాక్టర్ పుల్లారావు

### రోడ్డు ప్రమాదంలో మరణించిన శ్రీశాంత్ నేత్రదానం

చిట్యాల, సెప్టెంబర్ 4(సాక్ష్యం):
చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామనికి చెందిన దేశపాక శ్రీశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన తల్లి దేశపాక ఉమను నేత్రదానం గురించి సంప్రదించగా ఆమె అంగీకరించడంతో టెక్నీషియన్ బాచలకూరి జానీ నేత్రదాన సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా



కంటి డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ కుటుంబమంతా తీవ్రమైన దుఃఖంలో ఉండి ఎంతో మానసిక ఒత్తిడి అనుభవిస్తున్న సమయంలో నేత్రదానం చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు మనిషి మరణించిన ఆరు గంటల నుండి 8 గంటల లోపు నేత్రదానం చేసినచో ఒకవేళ ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటల వరకు నేత్రదానం చేయవచ్చని ఆయన సూచించారు. ఈ నేత్రదానం ద్వారా సేకరించిన కార్నియా అను కంటి పొరలను ఇద్దరి నుండి నలుగురికి అమర్చి కంటి చూపును ప్రసాదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ, లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.వి ప్రసాద్,హరినాథ్, కొడుతాల నగేష్,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగురాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా 3డి ప్రింటెడ్ టైటానియం 'టోటల్ "టాలస్" రీప్లేస్మెంట్' సర్జరీని విజయవంతంగా నిర్వహించిన యశోద హాస్పిటల్స్

### తొలిసారిగా తెలుగురాష్ట్రాలలో విజయవంతమైన అత్యాధునిక "చీలమండ మార్పిడి" శస్త్రచికిత్సతో 38 ఏళ్ల తెలంగాణ వ్యాపారికి సరికొత్త జీవితం

హైదరాబాద్, సెప్టెంబర్ 04, 2025 :
తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునికమైన, ప్రపంచస్థాయి వైద్య విధానాలను




అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలోని ఆర్థోపెడిక్ విభాగం సీనియర్ సర్జన్ డాక్టర్. సునీల్ దాచేపల్లి నేతృత్వంలో తెలుగురాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా 3%ణ% ప్రింటెడ్ టైటానియం 'టోటల్ "టాలస్" రీప్లేస్మెంట్' సర్జరీని విజయవంతంగా నిర్వహించింది. ప్రమాదవశాత్తు చీలమండ గాయంతో చీలమండ ఎముకకు రక్త ప్రసరణ కోల్పోయి, క్రమంగా చీలమండ ఎముక కుళ్ళిపోయి, తీవ్రమైన నొప్పితో నడవలేని స్థితిలో బాధపడుతున్న ఒక వ్యక్తికి యశోద హాస్పిటల్స్ లో అధునాతన ఇమేజింగ్ మరియు ఖచ్చితమైన 3%ణ% టెక్నాలజీ సాంకేతికతను ఉపయోగించి కస్టమ్-మేడ్ 3%ణ% ప్రింటెడ్ టైటానియం టాలస్ ఎముకను రూపొందించి, రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా విజయవంతంగా అమర్చడం జరిగింది. ఈ అత్యాధునిక శస్త్రచికిత్స ప్రక్రియ గురించి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్, సీనియర్ ఆర్థోపెడిక్ %ఛ% రోబోటిక్ సర్జన్, డాక్టర్. సునీల్ దాచేపల్లి వివరిస్తూ... కరీంనగర్ జిల్లాకు చెందిన 38 ఏళ్ల పంకజ్ గత సంవత్సరం తన ఆటోమొబైల్ షాప్ లో ప్రమాదవశాత్తు జారిపడటంతో తన కుడి కాలు చీలమండకు తీవ్ర గాయం అయింది. అప్పటినుండి క్రమంగా చీలమండ ఎముక (టాలస్)కు రక్త ప్రసరణ కోల్పోయి (అవాస్కులర్ నెక్రోసిస్) అని పిలువబడే విషమపరిస్థితికి చేరుకొని, క్రమంగా చీలమండ ఎముక (టాలస్) కుళ్ళిపోయింది. గత నెలలో తీవ్రమైన నొప్పి, నడవలేని స్థితిలో మా వద్దకు వచ్చిన పంకజ్ ను పరీక్షించి, రోగి యొక్క వయస్సు మరియు చురుకైన జీవనశైలిని దృష్టిలో ఉంచుకుని మా శస్త్రచికిత్స




వైద్య బృందం, అధునాతన పరిష్కారం అయిన "కస్టమ్-మేడ్ 3%ణ% ప్రింటెడ్ టైటానియం టాలస్ ఎముకను రూపొందించడం" అనే అత్యాధునిక వైద్యప్రక్రియ ను ఎంచుకుంది. మేము ఎంచుకున్న ఈ ఎంపికలో మేము ముందుగా రోగి పంకజ్ యొక్క ఆరోగ్యకరమైన ఎడమ కాలు చీలమండ యొక్క %జు% స్కాన్ రిపోర్ట్ ను ఉపయోగించి ఖచ్చితమైన ప్రతిరూపాన్ని రూపొందించడానికి ఈ ప్రక్రియను జాగ్రత్తగా ప్లాన్ చేశాము. ఈ డేటాను బయోకాంపాజిబుల్ మరియు మన్నికైన లోహం అయిన టైటానియంతో అత్యాధునిక 3%ణ% టెక్నాలజీ సహాయంతో కస్టమ్-మేడ్ 3%ణ% ప్రింటెడ్ టైటానియం కొత్త టాలస్ ఎముకను రూపొందించడం జరిగింది. అలా రూపొందించిన కస్టమ్-మేడ్ 3%ణ% ప్రింటెడ్ టైటానియం కొత్త టాలస్ ఎముకను కొన్ని వారాల క్రితం నిర్వహించిన శస్త్రచికిత్సలో విజయవంతంగా పంకజ్ కు చీలమండ మార్పిడి శస్త్రచికిత్స ద్వారా అమర్చడం జరిగింది. ఇప్పుడు పంకజ్ నొప్పి లేకుండా నడవగలుగుతున్నాడు మరియు అతని వృత్తిపరమైన, వ్యక్తిగత దినచర్యకు తిరిగి వెళ్తున్నాడు అని, డాక్టర్. సునీల్ దాచేపల్లి తెలిపారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి, మాట్లాడుతూ... తొలిసారిగా తెలుగురాష్ట్రాలలో విజయవంతమైన అత్యాధునిక "చీలమండ మార్పిడి"శస్త్రచికిత్సతో 38 ఏళ్ల తెలంగాణ వ్యాపారికి సరికొత్త జీవితం ఇవ్వడం యశోద హాస్పిటల్స్ గ్రూపుకు గర్వకారణం. వైద్య రంగంలో అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక వైద్య విజ్ఞానం, సాంకేతికత మనిషి జీవితంలో ఎలా సహాయపడిందో పంకజ్ కేస్ స్టడీ ఒక గొప్ప ఉదాహరణ అని డాక్టర్. పవన్ గోరుకంటి అన్నారు. ఆర్థోపెడిక్ వైద్య రంగంలో ఇలాంటి మైలురాయిని సాధించడం తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొట్టమొదటిదని అందుకు డాక్టర్. సునీల్ దాచేపల్లి మరియు అతని టీం డాక్టర్లు అయిన డాక్టర్. లోకేష్ గుప్త, డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్. వినయ్ ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను, అత్యాధునిక వైద్య సాంకేతికతలను మరియు అధునాతన చికిత్స ఎంపికలను అందించడానికి యశోద హాస్పిటల్స్ ఎల్లప్పుడూ నిరంతరం కృషి చేస్తుందని డాక్టర్. పవన్ గోరుకంటి తెలియజేసారు.

## రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందజేయాలి

**మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**యూరియాను బ్లాక్ దందాను కట్టడి చేయాలి**

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చక డైవర్షన్ రాజకీయాలు చేస్తూంది**

**కాళేశ్వరంలో గడ్డిపోచంత అవినీతి జరగలేదు**

చిట్యాల, సెప్టెంబర్ 4(సాక్ష్యం):
కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడ్డ దాఖలాలు లేవు అని నకిరికల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నాడు చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులకు సరిపడా యూరియాను ఇవ్వాలని ధర్నా



నిర్వహించి నయాబ్ తహసిల్దార్ విజయ కు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు మార్కెట్లో యూరియా దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారు.గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇస్తే వారే షాపుల నుండి వ్యవసాయ క్షేత్రాలకు యూరియాను చేరవేసేవారని కానీ ఇప్పుడు రైతులు రోజుల తరబడి పిఏసిఎస్ సెంటర్ల వద్ద రోజుల తరబడి నిలబడిన యూరియా దొరకని పరిస్థితి



నెలకొన్నదని అన్నారు. రాష్ట్రంలో దళారీ ప్రభుత్వం నడుస్తుందని రైతులకు యూరియా దొరకకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మరిచిపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తుంది ప్రభుత్వం వెంటనే యూరియా బ్లాక్ దందాను కట్టడి చేయాలని అన్నారు. కాళేశ్వరంపై సిబిఐ అంటూ ప్రజలను రైతులను మభ్యపెడుతుంది అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం సీఎం స్థాయి నుండి కిందిస్థాయి కార్యకర్త వరకు కమిషన్లకు కక్కుర్తి పడి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ ఎంక్వైరీ వేసిన అందులో గడ్డి పోచంత అక్రమం జరిగిందని నిరూపించలేరు కేసీఆర్ కడిగిన ముత్యంలో బయటకు వస్తారు అని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడానికి సరికొత్త ఎత్తుగడలు వేస్తూ కేసీఆర్ ను బధనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయ ఆరోపణలు పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు సరిపడ యూరియాను మార్కెట్లోకి తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొలను వెంకటేష్ గౌడ్,రాచకొండ కృష్ణయ్య,కూరెళ్ళ లింగస్వామి,దేవరపల్లి సత్తిరెడ్డి, కల్లూరి మల్లారెడ్డి,పొన్నం లక్ష్మయ్యగౌడ్,కోయగురి నరసింహ, జనగాం నరసింహ,బోయపల్లి శ్రీనివాస్,రత్నం నరసింహ,ఆరూరి శ్రీశైలం,ఆగు అశోక్,రుద్రారపు బిక్షపతి,బొబ్బలి శివ శంకర్ రెడ్డి, యాదగిరి,మేడి ఉపేందర్,పోలపల్లి సత్యనారాయణ,రవీందర్, బోలుగూరి సైదులు,యాకారి నరేందర్,చిత్రగంటి ప్రవీణ్,జిట్టా శేఖర్,నేలపట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

కోదాడ, సెప్టెంబర్ 4 (సాక్ష్యం ):
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి



రాధాకృష్ణన్ చిత్రపటానికి చైర్మన్ పందిరి నాగిరెడ్డి సీఈఓ ఎస్ఎస్ రావులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు "ఉపాధ్యాయ దినోత్సవం దాని ఆవశ్యకత' అంశంపై ఏర్పాటు చేసిన వక్తృత్వ పోటీలలో ఎస్ భార్గవి ప్రథమ, మహాలక్ష్మి, ఇమాన్యుయల్, రమ్యశ్రీ లు ద్వితీయ మరియు షఫీహుల్ రెహమాన్ తృతీయ స్థానం సాధించిన విద్యార్థులను కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఐనుద్దీన్, విజయ భాస్కర్, సునీత, మణి, వినీత, రవీందర్ రెడ్డి, గోపి, రమేష్, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మనము వృక్షాలని రక్షిస్తే వృక్షాలు మనల్ని రక్షిస్తాయి

### మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం)
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో100,రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 20 వ వార్డు ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులతో కలిసి సీడిఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు,





మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి మొక్కలు నాటడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ.. వృక్షో రక్షతి రక్షితః వృక్షాన్ని మనము రక్షిస్తే.వృక్షాలు మనల్ని కాపాడతాయని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు.విద్యార్థులలో ప్లాస్టిక్ నిషేధం గురించి వారిలో ఉన్న అవగాహనని గుర్తించారు.కరువుకాలం సంభవిస్తుందంటే వృక్షాలను పెంచకపోవడం వలన కరువు అనేది ఏర్పడుతున్నదని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం

### చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్

**గణేష్ ఉత్సవాల సందర్భంగా చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ**

చౌటుప్పల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం )
అన్నదానంలో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ 9వ వార్డ్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ అన్నారు.గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని నేతాజీ నగర్ నందు చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద అన్నదాన పోషకులైన వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చత్రపతి యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం



అలవడుతుందని పట్టణ కేంద్రంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం చౌటుప్పల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ తో కలిసి అన్నదాత పోషకులైన దండ హిమబిందు అరుణ్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, పాక చిరంజీవి, దేప రాజు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, సురకంటి బలరాం రెడ్డి,ఉష్కాగుల రమేష్ గౌడ్, అనమోని గోవిందరాజు, కాసుల వెంకటేష్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మాతృమూర్తి మృతి బాధాకరం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి



కోదాడ సెప్టెంబర్ 4 (సాక్ష్యం) కోదాడ మండలంలోని బిక్య తండా మాజీ సర్పంచ్ బానోత్ అంబేద్కర్ మాతృమూర్తి బానోత్ మగ్రు అకాల మరణం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. గ్రామంలో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. నివాళులు అర్పించిన వారిలో..ఎర్రవరం పిఏస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి భర్తగారైన శేషు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డి ఉన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం

– మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



కోదాడ సెప్టెంబర్ 4 (సాక్ష్యం ) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పురాతన సంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యతని గుర్తు చేశారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలేబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతు తిప్పలు



దేవరకొండ: నేరేడుగొమ్ము: సెప్టెంబర్ 4 (సాక్ష్యం) నేరేడు గొమ్ము మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు నిరీక్షణ రోజులు గడుస్తున్న రైతన్నకు మాత్రం యూరియా దొరకడం లేదు తెల్లవారుజాము నుంచి గంటల తరబడి క్యూ లైన్ లో నిల్చున్న ఒక బస్తా దొరకని పరిస్థితి. నేరేడు గొమ్ము మండల కేంద్రానికి గురువారం ఒక లారీ మాత్రమే యూరియా వచ్చింది. ఎప్పటినుండో యూరియా కోసం వేచి ఉన్న రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. రైతులని అదుపు చేయడానికి పోలీసులు చాలా శ్రమించవలసి వచ్చింది. నేరేడుగొమ్ము. ఎస్ ఐ . రైతులతో మాట్లాడి అందరికీ యూరియా అందేలా చూస్తానని సర్ది చెప్పడంతో రైతులు శాంతించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియా అందజేయాలని రైతులు కోరుచున్నారు.

### జిఎస్టి తగ్గింపు పై హర్షం వ్యక్తం చేసిన
# బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పీక వెంకన్న



చిట్యాల సెప్టెంబర్ 4(సాక్ష్యం) కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం హర్షించదగ్గ విషయమని చిట్యాల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. గురువారం నాడు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుపై విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం కొనసాగుతున్న 12 శాతం నుండి 28శాతం ఉన్న జీఎస్టీ స్లాబులను 5 శాతం నుండి 18 శాతానికి కుదించడంతో సామాన్య మానవునికి నిత్యవసర వస్తువుల కానుండి ఇన్సూరెన్స్ ల వరకు మేలు జరుగుతుందని అని అన్నారు. జిఎస్టి తగ్గించిన పేద ప్రజలను అభ్యున్నతికి తోడ్పడిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా గణనాథుడు శోభాయాత్ర



కోదాడ సెప్టెంబర్ 4 (సాక్ష్యం ) కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రులను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం గణనాథుడు శోభాయాత్రను ఘనంగా నిర్వహించి మట్టపల్లి దేవస్థానంలో నిమజ్జనం చేశారు. .దేవాలయం చైర్మన్ కొప్పుల సుబ్బారెడ్డి వైస్ చైర్మన్ అన్నఃనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శోభ యాత్ర జరిగిన ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు అన్యం పాపిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ అన్నం వెంకట్ రెడ్డి, డిసిసి మాజీ చైర్మన్ కొప్పుల కోటిరెడ్డి, దేవాలయం మాజీ చైర్మన్ వెంకటరెడ్డి చిన్న వెంకటరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ రెడ్డి, దేవాలయం ఎక్స్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చౌటుప్పల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి ని అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు స్వయం పరిపాలన దినోత్సవం అనే కార్యక్రమం ఉపకరిస్తాయన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రి
# ఉత్సవాలలో పాల్గొన్న కాటం వెంకన్న



చిట్యాల సెప్టెంబర్ 04(సాక్ష్యం) చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమల స్వామి కాలనీలో యువత ఐకాన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు ఈ ఉత్సవాలలో విగ్రహ దాత, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న పాల్గొని గణనాథుడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతి వెంకటేశం,మగ్రి వెంకట్ రెడ్డి, నూతి తిరుమలేష్,మోర రామరాజు,మూర నరేష్,కాటం గణేష్, యాట లింగస్వామి,యాట వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఈకి ఫిర్యాదు చేసిన రైతు

– దళిత రైతుపై అధికారి దౌర్జన్యం



మిర్యాలగూడ సెప్టెంబర్ 04 (సాక్ష్యంన్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో తన పొలం పైన గల ఈటు కృంగిపోతుందని తెలిసి, దానిని బాగు చేయవలసిందిగా, సంబంధిత అధికారి అయిన రవి ని, కందికంటి నగేష్ అనే రైతు కోరగా, ఆ అధికారి రవి, కంది కంటి నగేష్ తో దురుసుగా మాట్లాడి, చిన్నకారు దళిత రైతు అనే వివక్షతో కించపరిచిన విషయమై, ఆధారాలతో సహా సంబంధిత యాద్గార్పల్లి ఇరిగేషన్, ఏ.ఈ.ఈ విజయలక్ష్మి కి ఫిర్యాదు చేయడం జరిగింది. దానికి స్పందించిన ఏ.ఈ.ఈ ఈ విషయాన్ని "డీఈ దృష్టికి తీసుకువెళ్లి రైతులపై దృష్టిలో ప్రవర్తించిన ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో
## సిటీ స్కాన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట సెప్టెంబర్ 4 (సాక్ష్యం న్యూస్ ) :నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఆర్డీవో ఉమారాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ మోహన్ దాస్ కిషన్, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా
## శివంపేట కేజీబీవీ గణిత బోధన ఉపాధ్యాయురాలు

సకినం రాధిక

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ



శివంపేట్ కు చెందిన గణిత ఉపాధ్యాయురాలు సకినం రాధిక జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కావడం జరిగింది. 2007 లో నియామకం మొదలుకొని నేటి వరకు 18 సంవత్సరాలు గా గణిత బోధన చేస్తూ ఎంతో మంది గిరిజన బాలికలను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయురాలు రాధిక ను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి,మండల విద్యా శాఖ అధికారి బుచ్చ నాయక్ కు కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భం గా పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, మరియు తోటి టీచర్లు స్వరూపరాణి జ్యోతి , జ్వాల,కోమల అన్నపూర్ణ, స్వప్న మొదలగు వారు అభినందనలు తెలియజేశారు.

# దీపం అంటే భగవంతునితో సమానం

– మాజీ చౌటుప్పల్ ఎంపీటీసీ గోశిక సుమతి కరుణాకర్





చౌటుప్పల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం ) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు గురువారం సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోశిక సుమతి మాట్లాడుతూ..దీపారాధన అంటే దిక్పాలకులతో పావనం చేసి ,స్వాగతం పలుకుతూ, ధనం, ధాన్యం, దోషాలు లేకుండా, నరగోష ,లేకుండా ఆ భగవంతుడిని, దీపారాధనతో మన వ్యాపార కుటుంబంలో అష్ట ఐశ్వర్యాలు కలగాలని, దేశం లోని ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థన అని అన్నారు. దీప కాంతి అంధకారాన్ని ప్రాలదోలుతుందని, దీపం అంటే భగవంతుడితో సమానమని అన్నారు. అనంతరం మహిళా భక్తుల చేత మహా నైవేద్యం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంప్లెక్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బద్దం లింగారెడ్డి, మగ్రం యాదగిరి, గోలి యాదగిరి, విష్ణు, మల్లేష్, గోశిక పాండు, గోశిక స్వామి,లక్ష్మయ్య, సత్యనారాయణ, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శివచక్రం యూత్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా పూజలు

– సంబరంగా నిమజ్జన కార్యక్రమం







చౌటుప్పల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రత్న నగర్‌లో శివ చక్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడికి నిర్వాహకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట నృత్యాలతో, డప్పుల వాయిద్యాలతో గణనాథుడి యొక్క శోభాయాత్ర కార్యక్రమం పండుగ వాతావరణం లో సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడు యొక్క పవిత్రమైన లడ్డును, స్వామివారి పట్టు వస్త్రాలను, పవిత్రమైనటువంటి ఫలాలను వేలంపాట వేశారు. వేలం పాటలో వాటిని కైవసం చేసుకున్న వారిని ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు గణనాథుడు యొక్క పూజలో పాల్గొన్న ప్రతి భక్తుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొబ్బిళ్ళ ఓం సాయి, శ్రీకాంత్, దోటి శివాజీ, లోకేష్, బొబ్బిళ్ళ వసంత రాజ్, సంపత్ రాజ్, మనీష్, ఈశ్వర్, ఆకాష్, భువన్ సాయి, నవీన్, బొబ్బిళ్ళ శ్రీనివాస్, బొబ్బిళ్ళ కాళేశ్వర్, బొబ్బిళ్ళ రాజేందర్, దోటి రమేష్, అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివకుమార్, వెంకటరెడ్డి అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

# ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం




4/09/2025సాక్ష్యం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో ఘనంగా గాయత్రి స్కూల్లో టీచర్స్ డే జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతిసంవత్సరం జరుపుకుంటారు. మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ టీచర్స్ అందరూ పాల్గొన్నారు.

# చింతపల్లి క్రాస్ రోడ్డు చౌరస్తా వద్ద తప్పిన పెనుప్రమాదం



మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడా పరిధిలోని చింతపల్లి కి వెళ్లే హైవే క్రాస్ దగ్గర త్రుటిలో తప్పిన పెను ప్రమాదం తప్పింది చింతపల్లి బైపాస్ దగ్గర రైతులు యూరియా దొరకడం లేదని సరిపడా యూరియా సరఫరా చేయటం లేదని చింతపల్లి బైపాస్ రోడ్డు వద్ద ధర్నా చేశారు. అనంతరం భారీగా వాహనాలు ట్రాఫిక్ జామ్ అయింది ధర్నా విరమించుకున్న తర్వాత వాహనాలు వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనంపై రోడ్డు క్రాస్ చేస్తుండగా అటుగా వచ్చిన లారీ కి తగిలి ద్విచక్ర వాహనంపై వస్తున్న వాళ్ళు కింద పడ్డారు లారీ డ్రైవర్ అప్రమత్తంగా లేకున్నట్లయితే పెద్ద ప్రమాదం జరిగేది డ్రైవర్ అప్రమత్తంతో ఎవరికీ ఏమీ కాలేదు . బైపాస్ పక్కన ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి బైపాస్ కి ఇరువైపులా తోపుడుబండ్ల వారు పక్కనే ఉన్న లక్కీ వైన్స్ వారు పార్కింగ్లు ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



సదాశివపేట సాక్షం న్యూస్ సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో శ్రమదానము ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి పరిసరాలు పరిశుభ్రంగా ఉండడము ఎంతైనా అవసరమని, మనమందరము పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వము పటిష్టంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ మరియు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెత్తాచెదారాలను తొలగించడం అభినందనీయమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి తదితరులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జంతు జననం నియంత్రణ కేంద్రం ఏర్పాటు

### ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. మొక్కలతో స్వాగతం పలికిన సబ్ కలెక్టర్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్ ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతిపురం గ్రామం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటుచేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు, స్టెరిలైజేషన్లు, జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు



చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు.కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు.ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ తదిరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలి: బిజెపి నాయకులు

చిట్యాల సెప్టెంబర్ 04(సాక్ష్యం)
చిట్యాల పట్టణ కేంద్రంలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ వినతిపత్రం అందజేయడం



జరిగింది అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాలనీలలో సిసి రోడ్లు మురుగు కాలువలు లైటింగ్ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేసిన ఏర్పాటు, ప్రత్యేక సబ్స్టేషన్ ఏర్పాటు చేసి నిరంతరం కరెంటుకు అంతరాయం లేకుండా కృషి చేయాలని అలాగే భువనగిరి రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరణ చేపట్టి డివైడర్లు ఏర్పాటు చేయాలి, ముఖ్యంగా పోతరాజు కుంటలో ఏర్పాటుచేసిన తాత్కాలిక డంపింగ్ యార్డ్ ను తొలగించి నూతన డంపింగ్ యార్డ్ ను ప్రజలకు ఇబ్బందులు లేని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వము అమృత స్కీం 2.0 నుండి పైప్ లైన్ ల కోసం నిధులు మంజూరు కావడం జరిగింది వాటిని వెంటనే పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని, 9 10 వార్డులలో రైస్ మిల్లుల ద్వారా నల్లటి బూడిద కాలనీవాసుల ఇండ్లలోకి రావడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టణంలోని ప్రభుత్వ భూములు రక్షించాలి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించి పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం,పల్లె వెంకన్న గౌడ్,గంజి గోవర్ధన్, దామరోజు నాగరాజు,కనేబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్): జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ



పెద్ద మరణించినట్లయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.నేడు నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం తీసుకురావడం జరిగిందని ,జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు మరణించినా మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, అవసరమైన పత్రాలన్నింటిని గతంతో పోలిస్తే లక్షన్నరకుపైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. శంకర్ నాయక్ ఎమ్మెల్సీ బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్): నల్గొండ జిల్లా వేములపల్లి కాల్వ దగ్గర వినాయక నిమజ్జనానికి



సంబంధించినటువంటి ఏర్పాట్లను మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రాత్రి పర్యవేక్షించారు ఎటువంటి అవంతరియా సంఘటనలు జరగకుండా ఎవరు కాల్వలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అనుక్షణం అప్రమతంగా ఉండి గణేష్ శోభా యాత్రలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.మిర్యాలగూడ పట్టణ పరిధిలోని గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఎక్కువగా వేములపల్లి కాలువ దగ్గరికి వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మరియు సంబంధిత అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది

### రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సదాశివపేట, సాక్ష్యం న్యూస్: సంగారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణం. పేదలకు అండగా



ప్రభుత్వం . సంగారెడ్డి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులో పంపిణీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ,టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదలకు రుణ సహాయం బి సి, ఎస్ సి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ అందించడం సహాయక సంఘాల మహిళలకువడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఇలాంటి పథకాల ద్వారా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి నూతన రేషన్ కార్డు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డి లో వైద్య కళాశాల స్థాపన 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేదలకు ఇందిరమ్మ గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలో 213 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు



అందజేశారు. సంగారెడ్డి మండలానికి సంబంధించి 15 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలానికి 75 మంది లబ్ధిదారులకు కొండాపూర్ 17 మంది లబ్ధిదారులకు, కంది మండలానికి సంబంధించి ఆరుగురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. షాదీ ముబారక్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని 123 మంది లబ్ధిదారులకు రూ .1 కోటి 23 లక్షల 14 వేల 27 7 రూపాయలు చెక్కులను లబ్బిదారులకు మంత్రి అందజేశారు సంగారెడ్డి మండలంలో 46 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలంలో 64 మంది లబ్ధిదారులకు కొండాపూర్ లో 9 మందికి కంది మండలంలో నలుగురికి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు: జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. రేషన్ కార్డులో పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు అర్హులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటే ఆన్లైన్లో మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నూతన రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ను ఒకేసారి పంపిణీ చేసినట్లు ఈ నెల నుండి నూతన రేషన్ కార్డులకు, పాత రేషన్ కార్డులలో జత చేయబడిన వ్యక్తులకు సంబంధించి బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు జిల్లాలో నూతన రేషన్ కార్డులు 38526 మంజూరు కాగా పాత రేషన్ కార్డులలో68883 మంది లబ్ధిదారులు అదనంగా చేర్చినట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి 8735.964 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా 4 లక్షల 10 వేల652 రేషన్ కార్డులకు పంపిణీ చేసేలా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని 160 సంఘాలకు మెప్మా ద్వారా మొత్తం రూ. 25,21,97,000/- నిధులు పంపిణీ చేయబడినట్లు,ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి, స్వయం ఉపాధి కార్యక్రమాల అభివృద్ధికి ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ దినోత్సవంసందర్భంగా వ్యాస రచన పోటీలు

### స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, ప్రఖ్యత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్): నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవం (సెప్టెంబర్-5, టీచర్స్ డే ) సందర్భంగా వ్యాస రచన పోటీలను



నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాత ఉపాధ్యాయులకు మార్గదర్శి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ( డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈజ్ యాన్ ఇన్ స్పిరేషన్ టూ ద స్టూడెంట్స్ అండ్ గైడ్ టూ టీచర్స్ ) అనే అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో మంచి వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలను రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు తల్లిదండ్రుల ద్వారా ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ లో డైమండ్ బెకరీ పక్కన ఉన్న ఎంఎస్ మొబైల్స్ షాపులో స్వయంగా ఈనెల 9వ తేదీ ( మంగళవారం) సాయంత్రం 8 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పైభాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలు అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్టు హమీద్ షేక్ పేర్కొన్నారు.

## యూరియా సరఫరాపై ఎమ్మెల్యే దొంతి సమీక్షా సమావేశం

నర్సంపేట (సాక్ష్యం న్యూస్ ) : నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ తో కలిసి యూరియా సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత



సంవత్సరం ఈ రోజు నాటికి యూరియా సరఫరా ఈ సంవత్సరం నేటితో పోలిస్తే సరఫరా ఎక్కువగానే ఉందని అన్నారు. ఒకటి రెండు చోట్ల సరఫరా కొద్దిగా ఆలస్యమైతే దాన్ని ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. యూరియా సరఫరా స్వల్పంగా తక్కువగా ఉన్న మండలాల్లో వెంటనే సరఫరా చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సరఫరా కేంద్రాలు, ఫర్టిలైజర్ సెంటర్ల వద్ద ఉండి పకడ్బందీగా సరఫరా చేస్తున్నారని,మరింత పకడ్బందీగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల వ్యవసాయ విస్తీర్ణం బట్టి యూరియా అందించాలని అన్నారు .ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిందని, దాదాపు 9 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగిందని , మొక్కజొన్న పంటలకు కూడా సరిపడా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఏఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి,డీసీఓ నీరజ ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు,మండల వ్యవసాయ అధికారులు, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీఏసీ యస్ ఛైర్మెన్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తార అధ్యాపకుడికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

సదాశివపేట, సాక్ష్యం న్యూస్: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవశాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ సదయకుమార్ కు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. డాక్టర్ సదయ కుమార్ డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు బోధనలో ఆధునిక పద్ధతులను అనుసరించినందుకు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా ఎన్ఎస్ఎస్



వాలంటీర్లను సామాజిక సేవలో వివిధ కార్యక్రమాలలో భాగస్వాములుగా చేసినందుకు ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అవార్డు లభించిందని తెలిపినారు. తమ కళాశాల అధ్యాపకుడికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్స్, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడమే కాక అభినందనలు తెలిపినారు.

## వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం: కలెక్టర్

– కొమటూరు చెరువు వద్ద గణేష్ నిమజ్జన సంబంధించి అధికారులకు పలు సూచనలు



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్య%శీ% న్యూస్ ) 4 సెప్టెంబర్** 192 విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం 30 మంది గజ ఈతగాళ్లు, 30 మంది శానిటేషన్ వర్కర్స్, రెండు విడతలగా డ్యూటీలు కలెక్టర్ రాహుల్ రాజ్ గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ మెదక్ మండలం కొమటూరు చెరువు వద్ద మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి. సర్వం సిద్ధం చేసినట్లు 192 అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో, 30 మంది గజ ఈత గాళ్లు, 30 మంది శానిటేషన్ వర్కర్స్ రెండు విడతలగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిగడ్డ సంఘం గ్రామంలో శ్రీ వివేకనంద స్వామి యువజన సంఘాల గణపతి ఉత్సవాలు





**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామంలో శ్రీ స్వామి వివేకానంద యువజన సంఘం వారు నెలకొల్పిన మహా విఘ్నేశ్వరుని వద్ద పూజారి శంభు ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమం షటస్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ 108 శివాచార్య శివయోగి మహాస్వాముల వారి కరకములచే జరిగింది ఈ సందర్భంగా అప్ప ప్రసంగిస్తూ అందరూ భక్తి మార్గంలో నడవాలని తమ పిల్లలకు కూడా భక్తిని అలవాటు పరచాలని.. పండుగలు అనేవి మన సంస్కృతి సంప్రదాయాలకు సూచిక అని.. ఇలా ఘనంగా అందరు కలిసి మంచిగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వోక్ష, శివప్రియ భరతనాట్యము మరియు రవి గారి మ్యాజిక్ షో భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా విగ్రహాదాత బుర్దిపాటి కృష్ణ దంపతులకు, బాక్సుల దాత ఎడ్ల వీరన్న, అన్నదాత బూడిదిపాటి జనార్దన్ దంపతులకు అప్పగారి ఆశీర్వాదం మరియు యువజన సంఘ సభ్యులు సన్మానించారు.. యువజన సంఘం లో కష్టపడుతున్న గురుగుల మల్లేశం, కిరణ్, కృష్ణ, జనార్దన్,గోవర్ధన్,నరేష్, సత్యం, గోపాల్ ,శివశంకర్, శేఖర్, మహేందర్, చిరంజీవి, అంజి, మన్మోహన్ రావు, శ్రీధర్ . లను అభినందించారు.. అలాగే లడ్డును 30 వేల రూపాయలకు దక్కించుకున్న తిమ్మక యాదయ్య, దొడ్ల బాలయ్య, ఫిరంగి నరేష్ లకు అప్పగారి చేతుల మీదుగా లడ్డున అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలందరూ.. గ్రామ ప్రజలు యువకులు, విద్యార్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ 2008 నుంచి వినాయకుడి నెలకొల్పుతూ ప్రతి సంవత్సరం అన్నదానాలు సాంస్కృతిక కార్యకలాపాలు చేస్తున్నామని ఇక ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– ఎస్ఐ రఘుపతి



**ఖానాపురం సెప్టెంబర్ 4 ( సాక్ష్యం న్యూస్):** వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వహకులు అందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. గణపతి శోభా యాత్రలో (డి జే) సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్స్ ను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ వారు బాధ్యత వహించాలి. విద్యుత్ తీగలను, వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ గణేష్ శోభాయాత్రను కొనసాగించాలి. శోభా యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు. శోభా యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధం, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను. నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలని ఎస్ ఐ రఘుపతి తెలిపారు.

### గుణాత్మక విద్యకు సోపానాలుగా

## ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయి కలెక్టర్

– ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి సాధించాలి

– ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ద్వారా వ్యాధుల నిర్మూలించే దిశగా చర్యలు

– నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం పరిశీలించి రెవెన్యూ పరమైన అంశాలపై చర్చించిన కలెక్టర్

– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) 4 సెప్టెంబర్** గురువారం క్షేత్రస్థాయి పర్యటంలో భాగంగా జిల్లా కలెక్టర్ నర్సాపూర్ మండలం రూప్సింగ్ తాండ తండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇబ్రహీంబాద్ తాండ , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అవంతిక సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగైన విద్యాబోధనకు కృషి చేయాలని ఉపాధ్యాయుని కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం ఇబ్రహీంబాద్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుణాత్మక విద్యకు సోపానాలుగా ప్రభుత్వ పాఠశాలలో నిలుస్తాయని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఇబ్రహీంపూర్ తండాలో ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించగా 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని నర్సాపూర్ మండలంలో 314 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా బిల్లులు వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇబ్రహీంపూర్ తాండా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల లార్వాల నిర్మూలించాలని తెలిపారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు అనంతరంనరసాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయం ద్వారా రెవిన్యూ సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ స్వాతి ప్రియ, ఎంపీ ఓ వైద్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం గర్విస్తుంది

– ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్) :** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం గర్విస్తుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించిన రాజమ్మను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్లు అభినందించారు. అందరికి రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, భద్రతకు, ఆర్థిక సావలంబనకు పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నం పెట్టే 'అన్నదాత అరిగోస'

– సీఎం, మంత్రి తుమ్మలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది బహిరంగ లేఖ



**నర్సంపేట సెప్టెంబర్ 4 ( సాక్ష్యం న్యూస్ ) :** ప్రభుత్వం ముందు చూపు లేక నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యూరియా కోసం అన్నం పెట్టే అన్నదాత అరిగోస పడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈమేరకు యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని ,సరిపడా యూరియా అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా క్యూ లైన్లు, రోడ్లపైన రైతన్నలు దర్శనమిస్తున్నారు.వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం లో ఈ సమస్య ఇంకా తీవ్రంగా ఉ ఒదన్నారు. కాంగ్రెస్ అసమర్ధ విధానాల వల్ల అన్నదాత రోడ్డు పాలు కావలసి వచ్చింది. .దీనికి ముమ్మాటికీ కారణం ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వమే అని విమర్శించారు. యూరియా కేంద్రాల వద్ద హృదయ విధారక దృశ్యాలను నేడు తెలంగాణ సమాజం చూస్తుంది. అర్ధరాత్రి సోసైటీ సెంటర్ల వద్ద దోమల లో ఒక యూరియా బస్తా కోసం నెల రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. పసిపాప నుంచి పండు ముసలివాళ్ళ వరకు నేడు క్యూ లైన్ లో నిల్చొవలసిన పరిస్థితి దాపురించింది. ఆనాటి రోజులు తెస్తాను, ఇందిరమ్మ రాజ్యం తెస్తాను అంటూ నిజంగానే ఆనాటి రోజులను తీసుకువచ్చింది మీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను అరిగోస పెట్టడమే అని నేడు మరో మారు ఋజువయింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది ఏళ్లలో రైతులకు యూరియా కొరత లేకుండా చేశారు. దర్జాగా రైతులు వ్యవసాయం చేశారు. మీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే రైతుబంధు ఎగవేత, రుణమాఫీ ఎగవేత, బోనస్ మాటలు బోగస్ గా మారాయి. నేడు యూరియా ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చాలా చోట్ల రైతులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం మీ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించడం ముందు చూపుతో ఆలోచించకపోవడం.. రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. నియోజకవర్గాల్లో యూరియా కొరతపై ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.. 50 పైచిలుకు సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన మీరు కనీసం రైతులకు నాలుగు యూరియా బస్తాలు ఇవ్వలేకపోతున్నారు. నేడు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే తీవ్రమైన బాధ కలుగుతుంది. యూరియా లేక పంటలు ఎర్రబడుతున్నాయి. పంటను కాపాడుకోవడం కోసం రైతులు రోజుల తరబడి యూరియా సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నా ఒక్క బస్తా కూడా దొరకక కన్నీరు పెట్టుకుంటున్నారు.వరంగల్ జిల్లాలో ఈ కొరత మరింత ఎక్కువ ఉంది. జిల్లాలో 50 వేల మంది రైతులు రోజు యూరియా కోసం రోడ్డెకుతున్నారు.. నర్సంపేట నియోజక వర్గం లో రోజు 15 వేల మంది రైతులు యూరియా కోసం రోడ్లపైకి వస్తున్నారు.. ఇంత జరుగుతున్న జిల్లా మంత్రుల నుండి కనీస స్పందన లేదు.జిల్లా, నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించలేదు.ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం యూరియా కొరతపై సమీక్షలు నిర్వహించి జిల్లాకు, నర్సంపేట నియోజకవర్గానికి డిమాండ్ మేర యూరియా అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నీరుపేద కుటుంబాల జీవన శైలిని మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య – గౌడులకు కాటమయ్య కిట్ల పంపిణీ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :** రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణి కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 24మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 24లక్షల 02వేల 784రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 300మంది గీతా కార్మికులకు కాటమయ్య సురక్షా కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలన్న ప్రధాన ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి %–% షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహకారం అందించడంతో పాటు, వారి జీవన శైలిలో మార్పు రావడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, కళ్యాణ లక్ష్మి %–% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధితులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ పథకం వర్తించాలంటే తప్పనిసరిగా వధువు వయసు 18 సంవత్సరాలు పూర్తయి ఉండాలని గుర్తు చేశారు. అలాగే, తెలంగాణలోని ప్రతి వర్గాన్ని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని, అందుకే కల్లుగీత కార్మికుల భద్రత కోసం కాటమయ్య కిట్స్ అందజేస్తున్నామని చెప్పారు. కులవృత్తులను ప్రోత్సహించే దిశగా శిక్షణ కల్పించి, అవసరమైన కిట్స్ అందజేయడం ద్వారా జీవనోపాధిని బలోపేతం చేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న రెండు నెలలో చెక్కులు అందజేస్తున్నామని, ఇందుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన చెప్పాలని సూచించారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన ఏడాదిన్నర కాలంలోనే సుమారు 1000మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 10కోట్ల రూపాయల విలువగల చెక్కులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది గౌడ కులస్తులు ఉన్నారని అందులో చాలా మంది గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తుల్లో గీత వృత్తి ఒకటని అన్నారు. గీతా కార్మికులు ఎవరైనా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదానికి గురైతే కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులు ప్రమాదలను తగ్గించడానికి గీతా కార్మికులకు శిక్షణ అందించి కాటమయ్య సురక్షా కిట్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3విడతలలో 900మందికి కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణి చేసినట్లు వెల్లడించారు. గీతా కార్మికులు ప్రమాదంలో చనిపోతే 5లక్షల భీమా సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. గీతా తాటి చెట్టు ఎక్కేటప్పుడు అప్రమతంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందని అన్నారు. మన పథకాలను పక్క రాష్ట్రాలు అమలు చేయడం మన పథకాల గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణి, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా రెండవ స్థానంలో ఉందని అందుకు కారణం మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమేనని తెలిపారు. నియోజకవర్గంలో 95శాతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టమని అన్నారు. రానున్న 3ఏళ్లలో 10వేల ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, ఎక్సైజ్ సూపరేండెంట్, తహసీల్దార్, ఎంపీడివో, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమించి పెళ్లి చేసుకుంటానని
## నమ్మించి మోసం చేసిన కానిస్టేబుల్
### – గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్య



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఫోన్ నెంబర్ బ్లాక్ లో పెట్టడంతో ఓ యువతి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తాళ్లపల్లి తాండలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోత్ కేశ్య మూడవ కూతురు సక్కుబాయి 21, ప్రైవేట్ కంపెనీలో ఉ ద్యోగం చేస్తుంది. నారాయణఖేడ్ చెందిన సుధాకర్ అలియాస్ సిద్ధు, సంగారెడ్డిలో కానిస్టేబుల్గా పనిచేస్తున్నాడు. సుధాకర్ సక్కుబాయి గత రెండేళ్ల క్రితం నుంచి ప్రేమించుకుంటున్నారు. సక్కుబాయి పెళ్లి చేసుకుందామని అడగడంతో సుధాకర్ రెండు నెలల నుంచి ఫోను మాట్లాడటం మానేసి నెంబర్ బ్లాక్ పెట్టాడు. దీంతో మనస్థాపానికి గురైన ఆమె సోమవారం తాళ్లపల్లి తండాలో తన ఇంటి వద్ద గడ్డి మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బహదూర్ పల్లిలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేర్చారు. అక్కడి నుంచి గాంధీ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఘటనపై మృతురాలి తండ్రి కేశ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అధికారులే మాకు తగిన న్యాయం చేయాలి
### – పాంబండ బాధితులు అధికారులకు విజ్ఞప్తి




**సాక్ష్యం న్యూస్ ,శివ్వంపే**మండలంలోని పాంబండ గ్రామంలోని సర్వేనెంబర్ 128లో తమకున్న స్వంత పట్టా భూముల సమస్యను పరిష్కరించి, అధికారులే తగిన న్యాయం చేయాలనీ పాంబండ బాధితులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ రెవిన్యూ శివారులోని 128 సర్వేనెంబర్ లో నాగనోళ్ల కుటుంబం పట్టా పాసుపుస్తకాలు, అన్నిరకాల రికార్డులు కలిగి ఉ న్నామని అన్నారు. తమ భూములలో అక్రమంగా దళితులు, ఇతరులు కొంత భూమిని కబ్జా చేసి కట్టడాలు చేయాలనీ చూస్తున్నారని, విషయం అధికారులకు పిర్యాదు కూడ చేశామన్నారు.ఇక్కడ జరుగుతున్న గొడవలపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడమే కాకుండా, నర్సాపూర్ కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడ తీసుకున్నామని, ఎవరిపైన దాడి చేయలేదని వివరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికారులు విచారణ జరిపి, నాగోనోళ్ల కుటుంబానికి న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాగోనోళ్ల ఆంజనేయులు, దశరథ, నాగనోళ్ల మల్లేష్,చిన్న మల్లేష్, అంజయ్య, భాస్కర్, శ్రీనివాస్, వెంకటేష్, చిలుకమ్మ, భూమమ్మ, దుర్గమ్మ, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### యూత్ ఫర్ హ్యూమానిటీ
## ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం





**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 04( సాక్ష్యం న్యూస్ )** మనూర్ మండలం రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు చేసి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు మాట్లాడుతూ “ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. అదే విధంగా గత సంవత్సర కాలంగా రాయిపల్లి పాఠశాలలో వచ్చిన మార్పుల గురించి మరియు విద్యార్థుల అభ్యాసనంలో అభివృద్ధి గురించి వివరించారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఉత్సాహపరచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేశామని” తెలిపారు.ఉ పాధ్యాయులు మాట్లాడుతూ “ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్థాయిలో యువత చేయడం అభినందనీయం. యువత ఇలాగే అన్ని కార్యక్రమాల్లో ముందు ఉండి సహకారం అందించాలి. మా వంతు కృషి ఇక ముందు కూడా ఇలాగే చేస్తామని” తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీలమ్మ,స్రవంతి, పండరి, రాజు, యూత్ ఫర్ హ్యూమానిటీ అధ్యక్షులు జాకీర్, యూత్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద ప్రభావితులకు మైనంపల్లి రోహిత్ సహాయం





**మెదక్ జిల్లా ప్రతినిధి, 4 సెప్టెంబర్(సాక్ష్యం న్యూస్):** ధూప్ సింగ్ తండా ప్రాంతంలో వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు 25 కిలోల పెద్ద రేషన్ కిట్లు పంపిణీ చేశారు. ప్రతి రేషన్ కిట్లో బియ్యం. రెండు రకాల పప్పులు, వంటనూనె ప్యాకెట్, చక్కెర, బ్రెడ్, తాజా కూరగాయలు, చింతపండు, అవసరమైన ఇతర నిత్యావసర వస్తువులు ఉంటాయి. ప్రజల కష్టసమయంలో తోడుగా నిలిచి, అవసరమైన సాయం అందించడానికి రోహిత్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వరద ప్రభావిత కుటుంబాలకు ఇది కొంతవరకు ఊరటనిస్తుంది.

## ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో హరితహారం
### – వార్డు అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ



**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని 6వార్డ్ ఇంద్రమ్మ కాలనీలో హరితహారం ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రోడ్లకు ఇరువైపులా శుభ్రపరచి రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగాఆరో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో ఇంటికి ఒక మొక్క నాటాలని పచ్చదనం పరిశుభ్రత ఉంటే కాలనీ వాతావరణం ప్రజల ఆరోగ్యం మంచిగా ఉంటుందన్నారు చెట్లను నాటడం ద్వారా ఎండాకాలంలో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ నాగు నాయక్ పాతనబోయినా వెంకటయ్య షేక్ మస్తాన్ ఆంజనేయులు లక్ష్మారెడ్డి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి మాతృదేవోభవ కానుకనర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి
### మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా




**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చెంది, రత్నాపూర్, శివంపేట్ అంగన్వాడి కేంద్రాలలో, నమోదయి ఉన్న గర్భిణీ స్త్రీలకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాతృదేవోభవ కానుక కింద ప్రోటీన్ పౌడర్, ఐరన్ సిరప్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా రాజకీయాలకు సంబంధం లేని కార్యక్రమమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ప్రోటీన్ వలన కలిగే లాభాల గురించి తెలిపారు. ప్రోటీన్ రక్త పరిమాణం పెరగడానికి, కణజాలాల పెరుగుదలకు మరియు ఆరోగ్యకరమైన గర్భధారణకు ప్రోటీన్ చాలా అవసరమని,శిశువు కణజాలాల పెరుగుదల, రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధికి ప్రోటీన్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి గ్రామంలో, పంపిణీ చేయడం జరుగుతుందని, మిగతా గ్రామాలకు రేపటినుండి స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎలాంటి రాజకీయం సంబంధం లేదని నా సొంత డబ్బు ద్వారానే వీటిని పంపిణీ చేస్తున్నానని, దయచేసి ప్రతి ఒక్క ఆడబిడ్డ వీటిని క్రమం తప్పకుండా వాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, మాజీ నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు, కమలాపూల్ సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, వరాల గణేష్, అలీ, గడ్డమీద కృష్ణ గౌడ్, తిరుపతి రాథోడ్ అంగన్వాడి సూపర్వైజర్ సంతోష, టీచర్లు, శివంపేట్ మండల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
### – మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు




**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ నియోజకవర్గం, పరిసర జిల్లాల నుంచి వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రమా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. ఆస్పత్రిలోని వైద్య ఉపకరణాలను పరిశీలించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, జూలకంటి రంగారెడ్డి,మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాలావత్ రవీందర్ నాయక్, షోయబ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, కోర్రపిడత లింగరాజు, అయిల వెంకన్న, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, చేలిమెండ్ల పద్మయ్య, తిరందాస్ విష్ణు,నల్లగంతుల నాగభూషణం, యర్రయ్య, బాల సత్యనారాయణ, రఫీ, గద్దగుండు బాల నాయక్,ఎల్గుబెల్లి నాగరాజు, గయాస్ తదితరులు పాల్గొన్నారు.

## మారం దశదినకర్మలో పాల్గొన్న భాస్కర్ రావు




**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ పట్టణంలో రాఘవేంద్ర కాలనీకి చెందిన మారం చంద్ర శేఖర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం వారి దశదినకర్మ ను కుటుంబసభ్యులు లక్ష్మీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. మారం చంద్ర శేఖర్ రెడ్డి దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం మారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, చంద్రశేఖర్ రెడ్డి మరణానంతరం వారి అవయవాలను ఓ సంస్థకు దానం చేశారు. ఈ నేపథ్యంలో సదరు సంస్థ నుంచి అందిన ప్రశంసా పత్రాన్ని మారం కుటుంబ సభ్యులకు భాస్కర్ రావు అందజేశారు. భాస్కర్ రావు వెంట ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,నంద్యాల శ్రీరాం రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, బంటు నాగయ్య, మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగి గంగమ్మ మృతి
### – నివాళులు అర్పించిన జూలకంటి

**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్)** మున్సిపల్ ఉద్యోగి సిపిఎం సానుభూతిపరురాలు గంగమ్మ (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. పట్టణంలోని సీతారాంపురంలో నివాసముండే గంగమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ సానుభూతిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని చెప్పారు. నివాళ్ళు అర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, తాజా మాజీ కౌన్సిలర్ జానీ, మున్సిపల్ ఉద్యోగులు వెంకటయ్య, కోటయ్య, జానయ్య, కాలనీ పెద్దలు విష్ణుమూర్తి, శివ, ప్రదీప్, బిక్కన్ తదితరులు ఉన్నారు.



### యూరియా కొరతకు
## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం
### – ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు
### – తక్షణమే యూరియా కొరత తీర్చాలి
### – రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 04 (సాక్ష్యం న్యూస్)** రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధునికి పూజలు
### – కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం – అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు

**దుబ్బాక ప్రతినిధి,సెప్టెంబర్ 04 ,(సాక్ష్యం న్యూస్)** వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద గురువారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా దుబ్బాక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని నవరాత్రి ఉత్సవంలో భాగంగా ప్రతిరోజు నిర్వహించడం చాలా గొప్పది అన్నారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు



పెద్ద ఎత్తున తరలిరావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులతో దుబ్బాక ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించమన్నారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ.. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా సోదరులకు మరియు భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి కార్తిక ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# అమిత్ మిశ్రా అన్ని ఫార్మాట్లకు రిటైర్

లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు. "నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్. 'నా 25 ఏళ్ల క్రికెట్ జీవితం చిరస్మరణీయం. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేష అధికారులు, సహాయక సిబ్బంది, నా సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఎక్కడ, ఎప్పుడు ఆడినా మద్దతు ఇచ్చి, ప్రేమ చూపిన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారి వల్లే నా క్రికెట్ ప్రయాణం మరింత చిరస్మరణీయమైంది. క్రికెట్ నాకు లెక్కలేనన్ని మధుర జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో నేను గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమే.'అని ఓ వార్త సంస్థతో అమిత్ మిశ్రా అన్నారు. అమిత్ మిశ్రా.. 2003లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే ట్రై సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో మొహాలీ వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అమిత్ మిశ్రా.. 2010లో జింబాబ్వేతో తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టి జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అమిత్ మిశ్రా సమం చేశాడు. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన 2014 టీ20 ప్రపంచకప్ ఆడిన మిశ్రా 10 వికెట్లు తీసాడు. ఈ టోర్నీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది. 2017లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మిశ్రా.. ఐపీఎల్‌తో దేశవాళీ క్రికెట్‌లో కొనసాగాడు. ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌ను 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాడు. ఈ ఏడాది టోర్నీకి దూరంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో 162 మ్యాచ్‌లు ఆడిన మిశ్రా 23.82 సగటు, 7.37 ఎకానమీతో 174 వికెట్ల పడగొట్టాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఏడో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే మూడు హ్యాట్రిక్స్ తీసిన ఏకైక బౌలర్ అమిత్ మిశ్రానే కావడం విశేషం. 2008లో ఢిల్లీ డేర్ డేవిల్స్ తరపున తొలి హ్యాట్రిక్ సాధించిన అమిత్ మిశ్రా, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 2013లో హ్యాట్రిక్ వికెట్ తీసాడు.



## అయ్యర్‌కు కెప్టెన్సీ ఇవ్వాలనడం సరికాదు

### రాజస్థాన్ రాయల్స్ వెటరన్ పేసర్ సందీప్ శర్మ

ఐపీఎల్ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియా కెప్టెన్సీ ఇవ్వాలనడం సరికాదని రాజస్థాన్ రాయల్స్ వెటరన్ పేసర్ సందీప్ శర్మ అన్నాడు. ఇంత కంటే తెలివి తక్కువ పని మరొకటి ఉండదని అభిప్రాయపడ్డాడు . ఐపీఎల్‌లో జట్టును నడిపించడం, టీమిండియాకు సారథ్యం వహించడం ఒకటి కాదన్నాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కని విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేసినా..భారత టీ20 జట్టులోకి తీసుకోకపోవడంపై ఫ్యాన్స్, విశ్లేషకులు తప్పుబట్టారు. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడని, టీమిండియా కెప్టెన్‌గా నియమించాల్సిన ఆటగాడిని జట్టులోకి తీసుకోరా? అని విమర్శలు గుప్పించారు. టీమిండియాను నడిపించాల్సిన ఆటగాడిని రాజకీయాలతో పక్కనపెడుతున్నారని మండిపడ్డారు. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన సందీప్ శర్మ.. ఈ వాదన సరికాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్‌లో మెరుగ్గా రాణించినంత మాత్రాన శ్రేయస్ అయ్యర్‌ను టీమిండియాకు కెప్టెన్ చేయాలనడం సరి కాదు. ఐపీఎల్ జట్టుకు సారథ్యం వహించడం, భారత జట్టును నడిపించడం పూర్తిగా భిన్నమైన విషయాలు. ప్రజలు ముందుగా ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలి. బీసీసీఐకి సొంత దేశీయ లీగ్ ఉంది. అక్కడ ఎంతో మంది ఆడుతుంటారు. కానీ అంతర్జాతీయ జట్టును ఎంపిక చేసేటప్పుడు అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంచుకుంటారు. ఆ 15 మంది ఆటగాళ్లను నడిపించే అత్యుత్తమ సారథిని ఎంపిక చేస్తారు. కానీ, ఐపీఎల్‌లో స్థానిక ఆటగాళ్లు, యువ ఆటగాళ్లు, విదేశీ ఆటగాళ్లతో మిశ్రమ జట్టు ఉంటుంది. కాబట్టి ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు కెప్టెన్ చేయాలని అడగడం అర్థరహితం.'అని సందీప్ శర్మ చెప్పుకొచ్చాడు. సందీప్ శర్మ అభిప్రాయం పక్కన పెడితే.. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ అద్భుతంగా ఉంది. అతను ఐపీఎల్‌లోనే కాకుండా దేశవాళీ టోర్నీల్లో కూడా ముంబైని అద్భుతంగా నడిపించాడు. 2024-25 విజయ్ హజారే ట్రోఫీలోనూ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 325 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లోనూ కేకేఆర్‌ను విజేతగా నిలబెట్టిన అయ్యర్.. పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్ చేర్చాడు.

## సెమీస్‌కు జానిక్ సిన్నర్, ఒసాక

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్, పోలాండ్ స్టార్ ఇగా స్వైటెక్, 11వ సీడ్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా మచోవాకు చుక్కెదురైంది. ఈ టాప్ సీడ్ ఆటగాళ్లను ఓడించిన అమెరికా స్టార్ అమాండా అనిసిమోవా, జపాన్ దిగ్గజం నవోమి ఒసాకా సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. గురువారం తెల్లవారుజామున జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా స్టార్, 8వ సీడ్ అమాండా అనిసిమోవా 6-4, 6-3 తేడా ఇగా స్వైటెక్‌ను ఓడించింది. గంటా 36 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అమెరికా ప్లేయర్ అమాండా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో



ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. 4-4తో సమంగా ఉన్న సమయంలో అనిసిమోవా తన దూకుడు ఆటతో స్వైటెక్ సర్వీసును బ్రేక్ చేసి వరుస పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో 6-4తో తొలి సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్ ఆరంభంలోనూ స్వైటెక్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనిసిమోవా బలంగా పుంజుకుని వరుసగా బ్రేక్ పాయింట్స్ సాధించి 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ పరిస్థితుల్లో స్వైటెక్ సర్వీసులో ఆమె చేసిన డబుల్ ఫాల్ట్‌తో అనిసిమోవాకు మ్యాచ్ పాయింట్ లభించింది. ఈ మ్యాచ్‌లో అమాండా అనిసిమోవా ఒక ఏస్‌తో పాటు 23 విన్నర్స్ కొట్టింది. 12 అనవసర తప్పిదాలు చేసిన అమెరికా స్టార్.. 2 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 4 బ్రేక్ పాయింట్స్ సాధించింది. మరోవైపు 2 ఏస్‌లు, 13 విన్నర్స్ కొట్టిన ఇగా స్వైటెక్.. 18 అనవసర తప్పిదాలతో పాటు 3 డబుల్ ఫాల్ట్స్‌తో మూల్యం చెల్లించుకుంది. 5 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా రెండింటిని మాత్రమే గెలుచుకుంది. ఇది కూడా ఆమె ఓటమిని శాసించింది.మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నవోమి ఒసాకా (జపాన్), 6-4, 7-6 (3) తేడాతో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జపాన్ స్టార్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. తనదైన దూకుడు, పవర్‌ఫుల్ గేమ్‌తో ఒసాకా తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకుంది. ముచోవా ప్రతిఘటించినప్పటికీ ఒసాకా తన సర్వీస్ గేమ్‌లో పటిష్టంగా ఉండి తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో ఇద్దరు ప్లేయర్స్ హోరాహోరీగా తలపడ్డారు. దాంతో ఫలితం ఉత్కంఠగా మారింది. తమ సర్వీసులను నిలుపుకునేందుకు ఇద్దరు తీవ్రంగా పోరాడారు. స్కోర్ 6-6తో సమం కాగా.. టై-బ్రేక్‌కు దారి తీసింది. టై బ్రేక్‌లో ఒసాకి తన అనుభవాన్ని ఉపయోగించి 7-3తో గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో 8 ఏస్‌లు, 28 విన్నర్స్ కొట్టిన ఒసాకా 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 22 అనవసర తప్పిదాలు చేసింది. 10 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 3 గెలుచుకుంది. మరోవైపు ముచోవా 4 ఏస్‌లు, 24 విన్నర్లు కొట్టింది. 28 అనవసరం తప్పిదాలతో పాటు 5 డబుల్ ఫాల్ట్స్ చేసింది. 8 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 2 గెలుచుకుంది. ఒసాకా 71 పాయింట్స్‌తో పాటు 13 గేమ్స్ గెలవగా.. ముచోవా 64 పాయింట్స్‌తో పాటు 10 గేమ్స్ గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో ఒసాకా తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ఇటాలియన్ స్టార్ జానిక్ సిన్నర్ 6-1, 6-4, 6-2 తేడాతో ఇటలీకే చెందిన 10వ సీడ్ లోరెంజో ముసెట్టిని ఓడించాడు. తొలి సెట్‌ను జానిక్ సిన్నర్ పూర్తి ఆధిపత్యం చెలాయించి సునాయస విజయాన్నందుకున్నాడు. రెండో సెట్‌లో లోరెంజో ప్రతిఘటించినా.. జానిక్ సిన్నర్ తన అనుభవంతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జానిక్ సిన్నర్ 10 ఏస్‌లు కొట్టాడు. 5 బ్రేక్ పాయింట్స్ సాధించిన అతను 28 పాయింట్స్ గెలుచుకున్నాడు. మరోవైపు 2 ఏస్‌లు మాత్రమే కొట్టిన లోరెంజో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా గెలవలేదు. శనివారం జరిగే సెమీఫైనల్లో జానిక్ సిన్నర్.. కెనడా ప్లేయర్ ఫెలిక్స్ అగర్‌తో తలపడుతాడు.

## శిఖర్ ధావన్‌కు సమన్లు జారీ చేసిన ఈడీ

భారత జట్టు మాజీ ఓపెనర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఆయనను ప్రశ్నించడానికి పిలిచారు. నివేదికల ప్రకారం, ఈ దర్యాప్తు ధావన్ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇ%బబెట్



కి సంబంధించినది. ఇప్పుడు ఈ విషయంలో తన పాత్రను స్పష్టం చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శిఖర్ ధావన్‌ను దర్యాప్తులో చేరమని కోరింది. ఇటీవల, టీమిండియా మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్‌లను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. త సంవత్సరం నుంచి అనేక మంది బాలీవుడ్, సౌత్ సినీ నటులు, క్రికెటర్లు అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు దర్యాప్తులో ఉన్నారు. ఈ జాబితాలో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, హర్భజన్ సింగ్, ఊర్వశి రౌతేలా, సురేష్ రైనా ఉన్నారు. ఇప్పుడు శిఖర్ ధావన్ పేరు కూడా దీనికి జోడించారు. ఇటీవల భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్ ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. ఇప్పుడు ఈ కేసులో శిఖర్ ధావన్‌కు కూడా సమన్లు జారీ చేసింది. ఈ సమయంలో, ఆగస్టులో అరెస్టయిన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లు చాలా తక్కువ సమయంలోనే రూ.2,000 కోట్లకు పైగా సంపాదించాయని ఆరోపించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడైన వీరేంద్ర, దుబాయ్‌లోని అతని సహచరులు వివిధ గేట్‌వేలు, ఫిన్‌టెక్ సర్వీస్ ప్రొవైడర్లను ఉపయోగించి అనేక గేమింగ్ వెబ్‌సైట్‌లను నడుపుతున్నారని, నిధులను సేకరించడానికి, వారి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిజమైన ఇ-కామర్స్ వ్యాపారాలుగా దాచిపెట్టారని కూడా అది పేర్కొంది. ఆగస్టులో సిక్కింకు చెందిన చిత్రదుర్గ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను ఈడీ అరెస్టు చేసింది. అక్కడ ఆయన క్యాసినో అద్దెకు తీసుకోవడానికి వెళ్లారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టం ద్వారా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించింది. అక్రమ బెట్టింగ్ కేసులో ఈడీ నిరంతరం చర్యలు తీసుకుంటోంది.

## భారత యువ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతా

### మహాఆర్యమన్ సింధియా

మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కమాండ్ ఇప్పుడు ఒక నవయువకుడి చేతికి దక్కింది. కేవలం 29 సంవత్సరాల వయసులోనే మహాఆర్యమన్ సింధియా దాని అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడయ్యాడు. ఆయన గ్వాలియర్ రాజకుటుంబానికి చెందిన మహాఆర్యమన్ సింధియా. ఆయన తండ్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. తాత మాధవరావు సింధియా కూడా గతంలో మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన మహాఆర్యమన్ సింధియా మాట్లాడుతూ, ఇది చాలా భావోద్వేగభరితమైన, గర్వించదగ్గ క్షణం అన్నారు. ఒక ముఖ్యమైన బాధ్యతను స్వీకరించినందున మాత్రమే కాదు, ఈ పాత్ర బలమైన వారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు కూడా అన్నారు. తాత మాధవరావు సింధియా ఈ పదవిని నిర్వహించారు. యువతలో ప్రతిభను గుర్తించడంలో, క్రీడా



స్ఫూర్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. క్రికెట్ పరిపాలనకు వృత్తి నైపుణ్యం, నిర్మాణాత్మక ప్రక్రియలను తీసుకురావడం ద్వారా తండ్రి జ్యోతిరాదిత్య సింధియా దానిని మరింత ముందుకు తీసుకెళ్లారు. వారి ఆశీస్సులతో వారు నిర్మించిన క్రీడా ప్రపంచానికి విలువను జోడించడం, ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. జనాభాలో దాదాపు 70% మంది 35 ఏళ్లలోపు యువత ఉన్న దేశంలో యువకుడిగా.. తాజా దృక్పథాన్ని, శక్తిని తీసుకువస్తానని మహాఆర్యమన్ సింధియా తెలిపారు. మహాఆర్యమన్ సింధియా తన పాఠశాల విద్యను డెహ్రాడూన్‌లోని దేశంలోని అత్యుత్తమ డూన్ స్కూల్‌లో పూర్తి చేశారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లి 2019లో యేల్ యూనివర్సిటీ (%ఖూూ%) నుండి పొలిటికల్ సైన్స్ అండ్ గవర్నమెంట్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సమ్మర్ స్కూల్ ప్రోగ్రామ్‌లో కూడా పాల్గొన్నాడు. అక్కడ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ అఫైర్స్ చదివారు. మహాఆర్యమన్ తన చదువుతో పాటు పని అనుభవాన్ని కూడగట్టుకుంటూనే ఉన్నాడు. ఆగస్టు 2014లో, అతను భూటాన్‌లోని గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ సెంటర్‌లో ఇంటర్న్‌షిప్ చేశాడు. దీని తర్వాత, అతను కొంతకాలం భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలో కూడా పనిచేశాడు. తరువాత 2015లో, అతను లండన్‌లోని క్రిస్టీస్‌లో పనిచేశాడు. తరువాత 2016లో, అతను న్యూఢిల్లీలోని ఆధార్ కార్డ్ అథారిటీకి దోహదపడ్డాడు. 2017లో, అతను సాఫ్ట్ బ్యాంక్‌తో, 2018లో న్యూయార్క్‌లోని మాక్రో అడ్వైజరీ పార్టనర్‌లతో అనుభవాన్ని పొందాడు. వీటితో పాటు, 2019 నుండి 2021 వరకు, అతను ముంబైలోని (బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్)లో అసోసియేట్‌గా ఉన్నాడు. దీని తరువాత, అతను కుటుంబ వ్యాపారం, కొత్త స్టార్టప్‌లపై దృష్టి పెట్టాడు. అతను అండర్‌సౌండ్స్ ఎంటర్‌టైన్‌మెంట్, జై విలాస్ ప్యాలెస్‌లకు డైరెక్టర్ అయ్యాడు. 2022 సంవత్సరంలో, అతను టెక్ స్టార్టప్‌లను కూడా ప్రారంభించాడు. అంటే, అతను టెక్నాలజీ, వ్యాపార ప్రపంచంలో కూడా బలంగా ముందుకు అడుగు పెట్టాడు. 2022 సంవత్సరంలో, మహార్యమాన్ గ్వాలియర్ డివిజన్ క్రికెట్ అసోసియేషన్ ( వైస్ ప్రెసిడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదే సంవత్సరంలో, అతను జీవితకాల సభ్యుడయ్యాడు. 2024 సంవత్సరంలో, అతను మధ్యప్రదేశ్ టీ20 లీగ్‌ను ప్రారంభించాడు. ఇది రాష్ట్రంలోని యువ క్రికెటర్లకు కొత్త వేదికను ఇచ్చింది. ఈ చొరవ క్రికెట్ పట్ల ఆయనకున్న ప్రేమను, నిర్వహణ పట్ల ఆయనకున్న అవగాహనను స్పష్టంగా చూపిస్తుంది. ఇప్పుడు ఆయన అధ్యక్షుడయ్యారు.

# 'కొత్త లోక'ను తెలుగు సినిమాలా భావించి ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు

## విజయోత్సవ వేడుకలో దుల్కర్ సల్మాన్

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన మలయాళ చిత్రం 'లోకా చాప్టర్ 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదల చేశారు. భారత దేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచు కుంటోంది. భారీ వసూళ్ళను రాబడుతూ మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రముఖ కథానాయకుడు, చిత్ర నిర్మాత దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. "వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్ పై మేము ఏడు సినిమాలు నిర్మించాము. కొత్త లోక కోసం ఇంత మంచి టీంతో పనిచేయడం సంతోషంగా ఉంది.



ప్రతి ఒక్కరూ సినిమా కోసం మనసుపెట్టి పనిచేశారు. ఉత్తమ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణుల మద్దతుతోనే ఇంత గొప్ప సినిమా చేయగలిగాము. నిర్మాతగా నేను వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చాను. షూటింగ్ కి మహా అయితే ఒక్కసారి వెళ్ళి ఉంటాను. అంతలా నేను టీంని నమ్మాను. సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి నాకు మంచి స్నేహితుడు. అతని వల్లే ఈ కథ నా దగ్గరకు వచ్చింది. కథ వినగానే నిర్మించడానికి ముందుకొచ్చాను. ఈ సినిమా బడ్జెట్ తక్కువని మీరు అనుకోవచ్చు. కానీ, మలయాళ పరిశ్రమలో ఈ బడ్జెట్ చాలా ఎక్కువ. అయితే నేను బడ్జెట్ ఇవన్నీ ఆలోచించలేదు. అందరూ తమ డ్రీమ్ లా ఈ సినిమా కోసం పని చేశారు. మేము ఒక్క రూపాయి కూడా వేస్ట్ చేయలేదు. అదంతా ఇలాంటి అద్భుతమైన టీం వల్లే సాధ్యమైంది. డైరెక్టర్, డీఓపీ మధ్య బాండింగ్ బాగుంటే మంచి సినిమాలు చేయొచ్చు. డొమినిక్ అరుణ్, నిమిష్ రవి కలిసి అది నిజమని మరోసారి నిరూపించారు. మా సినిమాని తెలుగులో విడుదల చేసిన నాగవంశీ గారికి కృతజ్ఞతలు. కళ్యాణి ప్రియదర్శన్ నాకు చెల్లి లాంటిది. మేమిద్దరం ఒకేలా ఉంటాము, ఒకేలా ఆలోచిస్తాము. చంద్ర పాత్ర కోసం కళ్యాణి తప్ప మా మైండ్ లోకి వేరే ఎవరి పేరు రాలేదు. కొత్త లోక సినిమాని ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నన్ను ఎలాగైతే మీ వాడిగా భావించారో, అలాగే కొత్త లోకను కూడా మీ సినిమాగా భావించి ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు." అన్నారు.

ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. "ఒకసారి కళ్యాణి ప్రియదర్శన్ చెన్నైలో కలిసిన పుడు.. మలయాళంలో ఒక చిన్న చిత్రం చేస్తున్నాను అని చెప్పింది. కట్ చేస్తే, ఇప్పుడు వంద కోట్ల పోస్టర్ తో ఇండియాలోనే బిగ్గెస్ట్ థింగ్ అయింది. చెన్నైలో నేను మొదటిరోజు మొదటి షో చూశాను. సినిమా చాలా బాగుంది. రచన అద్భుతంగా ఉంది. సాంకేతికంగా ఉన్నతంగా ఉంది. నిమిష్ రవి, జేక్స్ బెజోయ్ అద్భుతమైన పరితీరు కనబరి చారు. ఇలాంటి మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఇప్పటికే తెలుగులో మంచి స్పందన వస్తోంది. తెలుగు ప్రేక్షకులు మరింతగా ఆదరిస్తారని నమ్ముతున్నాను. అందరిలాగే నేను కూడా రెండవ భాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. దుల్కర్ సల్మాన్ గురించి చెప్పాలంటే.. కేవలం సినిమా మీద ప్రేమతోనే అప్పుడు మహానటి సినిమాలో నటించారు. ఇప్పుడు అదే ప్రేమతో 30 కోట్లతో ఈ సూపర్ హీరో ఫిల్మ్ ని నిర్మించారు." అన్నారు.

ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. "సినిమా నేను చూశాను. నాకు చాలా నచ్చింది. టెక్నికల్ గా బ్రిలియంట్ మూవీ. 30 కోట్లతో 300 కోట్ల రేంజ్ సినిమా తీశారని అందరూ అంటున్నారు. ఈ సినిమా ప్రారంభించినప్పుడు మలయాళ సినిమా పరంగా 30 కోట్లు అనేది చాలా ఎక్కువ. ఈ సినిమాని నమ్మి నిర్మాతగా ధైర్యం చేసిన దుల్కర్ సల్మాన్ గారిని ముందుగా అభినందించాలి. అలాగే సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి, ఆర్ట్ డైరెక్టర్ బంగ్లాన్ లను ప్రత్యేకంగా అభినందించాలి. మలయాళం పరిశ్రమలో అందరూ గొప్పగా నటిస్తారు. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. కళ్యాణి ప్రియదర్శన్ గొప్పగా నటించింది. తాను నాకు తెలుసని చెప్పుకోవ డానికి గర్వంగా ఉంది. యాక్షన్ సన్నివేశాలు తను చేసిన తీరుకి హ్యాట్సాఫ్. రచన అద్భుతంగా ఉంది. ఈ సినిమా ఇంత గొప్పగా మలిచిన దర్శకుడు డొమినిక్ అరుణ్ ప్రతి ప్రశంసకు అర్హుడు. నాగవంశీ గారు ఈ సినిమాతో విజయం సాధించడం ఆనందంగా ఉంది." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "ఈ సినిమా టీజర్ చూసి తెలుగులో నేనే విడుదల చేయాలి అనుకున్నాను. ఇలాంటి సూపర్ హీరో సినిమాని డిస్ట్రిబ్యూట్ చేయడం సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకుల ముందుకు ఒక మంచి చిత్రం వచ్చింది. ఖచ్చితంగా థియేటర్లలో చూసి అనుభూతి చెందాల్సిన సినిమా ఇది. తెలుగు ప్రేక్షకులు పెద్ద విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నాను." అన్నారు.

చిత్ర కథానాయిక కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. "నాకు ప్రేమ చూపించిన మొదటి ప్రేక్షకులు తెలుగువారే. అది నేను ఎప్పటికీ మరచిపోను. ఇన్నిరోజులు తరువాత మళ్ళీ మిమ్మల్ని కలవడం, మీ ప్రేమ పొందడం చాలా ఆనందాన్ని ఇస్తోంది. సరైన కథలు వస్తే నాకు తెలుగులో చాలా సినిమాలు చేయాలని ఉంది. కొత్తలోక సినిమాని తెలుగు సినిమాలా భావించి ఆదరిస్తున్నారు. మీరు చూపిస్తున్న ఈ ప్రేమే మాకు బలం. మీ మద్దతుతో ఇలాంటి గొప్ప సినిమాలు మరిన్ని వస్తాయి. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు పెద్ద థాంక్యూ." అన్నారు.

చిత్ర కథానాయకుడు నస్లెన్ కె. గఫూర్ మాట్లాడుతూ.. "నేను హైదరాబాద్ కి రావడం ఇది మూడోసారి. ఈరోజు మీ అందరితో ఇక్కడ ఉండటం చాలా సంతోషముగా ఉంది. కొత్తలోక సినిమా పట్ల ప్రేక్షకుల చూపిస్తున్న ప్రేమ గురించి మాట్లాడటానికి నాకు మాటలు కూడా సరిపోవట్లేదు. దుల్కర్ సల్మాన్ గారు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. తెలుగులో మా సినిమాని విడుదల చేసిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ గారికి ధన్యవాదాలు. కళ్యాణి ప్రియదర్శన్ కలిసి నటించడం ఆనందంగా ఉంది." అన్నారు.

చిత్ర దర్శకుడు డొమినిక్ అరుణ్.. "ఈ స్థాయి స్పందన అసలు ఊహించలేదు. మొదట ఒక చిన్న సినిమాగా ప్రారంభించాము. మంచి టీంతో ఒక గొప్ప సినిమాగా రూపొందింది. ఏ దర్శకుడికైనా ఇదొక పెద్ద కల లాంటిది. ఈ సినిమాని తమ సినిమాగా భావించి ప్రాణం పెట్టి పని చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను చెప్పిన ఈ కథని నమ్మి, ఈ సినిమాని నిర్మించిన దుల్కర్ సల్మాన్ గారికి ఎంతగా కృతజ్ఞతలు చెప్పుకున్నా తక్కువే. తెలుగులో మా సినిమాని భారీస్థాయిలో విడుదల చేసిన నాగవంశీ గారికి ధన్యవాదాలు. తెలుగు ప్రేక్షకులు మా సినిమాపై కురిపిస్తున్న ప్రేమకు చాలా సంతోషంగా ఉంది." అన్నారు.

సంగీత దర్శకుడు జేక్స్ బెజోయ్ మాట్లాడుతూ.. "టాక్సీవాలా నుంచి సరిపోదా శనివారం వరకు నేను పని చేసిన తెలుగు సినిమాల అనుభవంతోనే మలయాళంలో మాస్ ఎలిమెంట్స్ తో మ్యూజిక్ ఇవ్వగ లుగుతున్నాను. మలయాళంలో చేసిన ఈ పాత్ బ్రేకింగ్ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది. ప్రేక్షకుల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది." అన్నారు.

ప్రముఖ యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వైభవంగా జరిగిన ఈ వేడుకలో నటులు అరుణ్ కురియన్, చందు, ఛాయాగ్రాహ కుడు నిమిష్ రవి, కళా దర్శకుడు బంగ్లాన్, రచయిత్రి శాంతి, గీత రచయిత రాంబాబు తదితరులు పాల్గొని 'కొత్త లోక 1: చంద్ర' చిత్ర విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సినిమాకి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఎ.రాజు నాయక్ విడుదల చేస్తున్న అథర్వా మురళి గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్' ట్రైలర్ విడుదల

అథర్వా మురళీ క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నాడంటే బ్లాక్ బస్టర్ పక్కా అన్నట్టే. ప్రస్తుతం అథర్వా యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో 'టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేట ర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ విడుదల చేసి అంచనాలు పెంచేశారు. 'యూనిఫామ్ వేసుకున్న తరువాత అందరూ ఫ్యామిలీనే' అని ట్రైలర్ లో హీరో చెప్పిన డైలాగ్ చూస్తే టన్నెల్ సినిమా ఎలా ఉంటుందో అర్థం అవుతుంది. ఇక ఇందులో సస్పెన్స్ థ్రిల్లర్ యాక్షన్ కి ఎంత ఇంపార్టెన్స్ ఉందో లవ్ ట్రాక్ కి కూడా అంతే ప్రాధాన్యం ఉందని తెలుస్తోంది. లావణ్య త్రిపాఠి, అథర్వ కాంబో అందరినీ అలరించేలా ఉంది. గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అథర్వా మురళీ తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

## కిష్కింధపురి ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్. సెప్టెంబర్ 12న దద్దరిల్లిపోతుంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధ



పురి' అలరించబోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. 'ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన పశ్చిమ దిక్కున ప్రేతాత్మలన్నీ పేరు వినగానే తూర్పుకు తిరిగే ప్రదేశం' అనే డైలాగులతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో, హీరోయిన్ సహా కొంతమంది స్నేహితుల ఆత్మలని అన్వేషిస్తూ సువర్ణ మాయ ఇంటిలోకి వెళ్తారు. అక్కడ వారు ఊహించని భయంక రమైన పరిస్థితులు ఎదురుకావడం మైండ్ బ్లోయింగ్ థ్రిల్ ని అందించాయి. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి ఒక యూనిక్ హారర్ థ్రిల్లర్ ని ప్రజెంట్ చేశారు. మిస్టరీ, టెర్రిఫిక్ విజువల్స్, ఉత్కంఠభరిత మైన సన్నివేశాలు డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో అదరగొ ట్టారు. ట్రైలర్ క్లైమాక్స్‌లో అనుపమ పరమేశ్వరన్ కనిపించిన తీరు హైలెట్ గా నిలిచింది. చిన్మయ్ సలాస్కర్ సినిమాటోగ్రఫీ, చైతన్య భరద్వాజ్ సంగీతం థ్రిల్ ని మరింతగా పెంచాయి. సెట్స్ గ్రాండ్ గా వున్నాయి. విజువల్స్ ఎఫెక్ట్స్ అద్భుతంగా వున్నాయి. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ షార్ప్ గా వుంది. ఈ చిత్రానికి జి. కనిష్క క్రియేటివ్ హెడ్, దరహాస్ పాలకొల్లు కోరైటర్. మొత్తంమీద ట్రైలర్ కిష్కింధపురిపై అంచనాలని మరింతగా పెంచింది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండాలని కిష్కింధపురి చేయడం జరిగింది. మంచి సినిమా వస్తే తప్పకుండా జనం థియేటర్స్ కి వస్తారు. అది నేను నమ్ముతున్నాను. మా కిష్కింధపురి అలాంటి సినిమానే. ఒక మంచి థియేటర్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నాం. మా డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన కథ చేసుకున్నారు. మీకు ఒక ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ లాగా అనిపిస్తుంది. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఫోన్ కూడా చూసుకునే టైం ఉండదు. అంతా అంత థ్రిల్లింగ్ గా ఉంటుంది. అంత మంచి కథ తీసినందుకు డైరెక్టర్ గారికి థాంక్యూ.

## సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ మెలోడీ సాంగ్ 'కలలే కలలే' ఈ నెల 9న రిలీజ్, దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు " K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 9న ఈ లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాట అనౌన్స్ మెంట్ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం స్పందిస్తూ – 'లవ్ లో ఉన్నవాళ్లు ఫీల్ అవ్వండి, లేని వాళ్లు ఊహించుకోండి, మ్యాజికల్ మెలొడీ వస్తోంది..' అంటూ ట్వీట్ చేశారు.



## ఆకట్టుకుంటున్న అల్లరి నరేష్ 'ఆల్కహాల్' టీజర్

### 'ఆల్కహాల్' రూపంలో ప్రేక్షకుల ముందుకు సరికొత్త థ్రిల్లర్ డ్రామా

### నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల

అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆల్కహాల్' చిత్ర టీజర్ విడుదలైంది. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానా యకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది.

హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో ఆయన సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో ఉత్సుకతను పెంచుతుంది.

సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. 'ఆల్కహాల్' టీజర్ లో సాంకేతిక నిపుణుల ప్రతిభ అడుగడుగునా కనిపించింది. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య



సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రాహకుడిగా జిజు సన్నీ, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. రుహాని శర్మ, నిహారిక ఎన్.ఎం., సత్య, గిరీష్ కులకర్ణి, హర్షవర్ధన్, చైతన్య కృష్ణ, వెంకటేష్ కాకుమాను మరియు కిరీటి వంటి ఆకట్టుకునే తారాగణం నటించడం ఈ చిత్ర ప్రధాన బలాలలో ఒకటని చెప్పవచ్చు. అదే విషయం టీజర్ లో స్పష్టమైంది. అల్లరి నరేష్, సత్య కలయికలో పండే వినూత్న హాస్యం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వీరి కలయిక, ఈ మిస్టరీ మరియు థ్రిల్లింగ్ డ్రామాకు వినోద పొరలను జోడిస్తుంది. ఈ చిత్రం జనవరి 1, 2026న ప్రపంచవ్యా ప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. నూతన సంవత్సర కానుకగా థియేటర్లలో అడుగుపెట్టి, ప్రేక్షకులకు నాలుగు రోజుల వారాంతపు విందును అందించనుంది.



## బాక్సాఫీస్ యొక్క నిజమైన 'ఓజీ' తిరిగి వచ్చాడు

### ఉత్తర అమెరికాలో రికార్డులను బద్దలు కొట్టిన పవన్ కళ్యాణ్ తుఫాను

### విడుదలకు మూడు వారాల ముందే రికార్డుల వేట మొదలుపెట్టిన 'ఓజీ'

**ఇంకా ట్రైలర్ కూడా విడుదల కాకముందే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ' ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తూ, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రీమియర్ ప్రీ-సేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను రాబట్టి, ఈ సంచల నాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. తన అసాధారణ క్రేజ్ తో ఎన్నో రికార్డులను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ' తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు.**

ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. ఆకలితో ఉన్న చిరుతపులిలా, పవన్ కళ్యాణ్ ఒకదాని తర్వాత ఒకటి అన్నట్టుగా రికార్డులను వేటాడుతున్నారు. ఓజీ చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. 'ఓజీ'పై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించి, మైలురాయి చిత్రంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొంది స్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. 'ఓజీ' అనే శక్తివంతమైన టైటిల్ కి తగ్గట్టుగానే.. ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద పవన్ కళ్యాణ్ తుఫాను సృష్టిస్తున్నారు. త్వరలోనే ఈ తుఫాను ప్రపంచవ్యాప్తంగా విస్తరించనుంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756